

శత్రువుకు ఎదురుగా నిలబడి విపత్తును ఎదుర్కొవటమే వీరత్వం అనుకోవాల్సిన అవసరం లేదు. వీరత్వం విజయంలో ఉంది

- ఛత్రపతి శివాజీ

REGD NO : APTEL 16144

# జనస్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 సంచిక : 85 ఎడిటర్ : నరేష్ సాకే వార సంచిక : (13-03-2022) పేజీలు : 10

### రాజధాని నిర్మాణం కోసం రైతులది

# వజ్ర సంకల్ప పోరాటం

### జనసేన అధినేత పవన్ కళ్యాణ్



**అమరావతి, (జనస్వరం) :** సుమారు 35 వేల ఎకరాలను భూములను రాజధాని నిర్మాణం కోసం అందించిన రైతులు 811 రోజులుగా చేస్తున్న పోరాటం వజ్రసంకల్పంతో కూడుకున్నది. రాజధాని కోసం అనే నిర్దుష్ట ప్రయోజనంతో తాము సాగు చేసుకొంటున్న భూములను సమీకరణలో త్యాగం చేశారు. ఆ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూ వైసీపీ ప్రభుత్వం చేసిన నిర్ణయాలను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కొట్టివేస్తూ ఇచ్చిన తీర్పులోని అంశాలు అమలయ్యే వరకూ పోరు ఆగదని రైతులు చేస్తున్న దీక్షలు సంకల్ప బలంతో కూడుకున్నవి. ప్రజాస్వామ్య విధానంలో గాంధేయ మార్గంలో తాము చేస్తున్న సంగ్రామం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కాపాడుకోవడంతో పాటు రాజధాని అమరావతిని నిర్మింప చేసుకోవాలనే చిత్తశుద్ధి ఉంది. రాజధాని వికేంద్రీకరణ పేరుతో ఈ ప్రభుత్వం చేపట్టిన నిర్ణయాలు, చర్యలను నిరసిస్తూ రైతులు, మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీలు చేస్తున్న పోరాటంలో వారు ఎదుర్కొన్న ఇబ్బందులు, అవమానాలు, కేసులను తట్టుకొని నిలబడ్డారు. ఆ సహనమే వారికి శ్రీరామరక్ష అని పవన్ కళ్యాణ్ తెలిపారు. హైకోర్టు తీర్పు అమలు చేయకుండా ప్రభుత్వం తాత్సారం చేస్తూ ఇతర మార్గాలు వెదుకుతుందనే భావన రైతుల్లో ఉంది. అంటే రాజధాని రైతాంగంలో దృష్టిలో రాష్ట్ర ప్రభుత్వం విశ్వసనీయత కోల్పోయినట్లే. హైకోర్టు తీర్పును గౌరవిస్తూ నిర్దుష్ట కాలపరిమితిలో రాజధాని నిర్మాణం కోసం, అదే విధంగా రైతులకు ఇవ్వాల్సిన ప్లాట్లను అభివృద్ధి చేసి ఇవ్వాలి. అమరావతి నిర్మాణం అయ్యేవరకూ పోరాడాలనే లక్ష్యంతో ఉన్న రైతుల వెన్నంటి జనసేన ఉంటుంది.

# జనసేన ఆవిర్భావ సభ చిరస్థాయిగా మిగిలిపోవాలి

### జనసేనపార్టీ పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్



**అమరావతి, (జనస్వరం) :** సోమవారం జరగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ సభ మన చరిత్ర, సంస్కృతి ఉట్టిపడేలా.. మన ప్రాంత ఔన్నత్యం ప్రతిబింబించేలా ఉంటుందని పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ఈ సభ రాష్ట్ర రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా మిగిలిపోతుందని ఆకాంక్షించారు. ఈ సభ కోసం జనసైనికులతో పాటు రాష్ట్ర ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని, పోలీస్ శాఖ పర్మిషన్లు ఇచ్చినా, ఇవ్వకపోయినా సభ నిర్వహించి తీరుతామని చెప్పారు. రహదారులు జనసేన జెండాలతో నిండి పోవాలని, పండగ వాతావరణం తీసుకు రావాలని జనసేన నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం మంగళగిరి పార్టీ కార్యాలయంలో విజయవాడ, కృష్ణా జనసేన కమిటీల సమావేశం నిర్వహించారు. ఆవిర్భావ సభను ఎలా విజయవంతం చేయాలనే దానిపై నాయకులకు, కమిటీ సభ్యులకు మనోహర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. "ఆవిర్భావ సభకు రాష్ట్ర నలుమూలల నుంచి లక్షలాది జనసైనికులు, వీర మహిళలు తరలి వస్తారు. వాళ్లందరినీ కృష్ణా, గుంటూరు జిల్లా నాయకులు సాదరంగా ఆహ్వానించాలి. వాళ్లకు అవసరమైన ఆహారం, మంచినీళ్లు దారిలోనే అందించాలి. వాళ్లు సభకు వచ్చిన దగ్గర నుంచి సభ పూర్తయ్యి తిరిగి వెళ్లే వరకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా మహిళల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని పవన్ కళ్యాణ్ ఆదేశించారు. అందుకు అనుగుణంగా సీటింగ్, వాళ్లు సభకు చేరుకోవడానికి ప్రత్యేక దారి ఏర్పాటు చేస్తున్నామన్నారు. అలాగే ఎటువంటి అసౌకర్యం కలగకుండా టాయిలెట్ల ఏర్పాట్లు జరుగుతున్నాయి. వాళ్లు ఎక్కడ ఉన్నా సభ కనిపించేలా ఎల్.ఇ.డి. స్క్రీన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

**ముఖ్యమంత్రి పిచ్చి నిర్ణయాలపై సమరానికి సిద్ధమవ్వాలి :**

ముఖ్యమంత్రి అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రం అంధకారంలోకి వెళ్లిపోతోంది. మొండి పట్టుదల, పిచ్చి నిర్ణయాలతో అన్ని వర్గాలకు నష్టం వాటిల్లుతోంది. ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న ఆయన వైఖరిపై మనమంతా సమరానికి సిద్ధమవ్వాలి. ఈ సభే దానికి నాంది కావాలి. ఇప్పుడున్న పరి స్థితుల్లో పవన్ కళ్యా ణ్ నాయకత్వం అవసరమని ప్రజలు బలంగా నమ్ముతున్నారు. వాళ్లలో ధైర్యం నింపే విధంగా అధ్యక్షులవారు కూడా పని చేసుకుంటూ

3







### వైసీపీ పాలనకు చరమగీతం పాడేద్దాం

### అనంతపురం జిల్లా జనసేన అధ్యక్షులు టి.సి వరుణ్

**గుంతకల్లు, (జనస్వరం) :** జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి వాసగిరి మణికంఠ ఆధ్వర్యంలో నిర్వహించిన గుంతకల్ నియోజకవర్గం కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు టి.సి వరుణ్‌కి వీరమహిళలు విజయ, సంధ్య హారతినిచ్చి, నిస్వార్థ జనసైనికులు బాణాసంచా పేలుస్తూ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంతకల్

3 లో ...






ఎడిటోరియల్

# అమరావతి దోషులు ఎవరు ?

హైదరాబాద్ లాంటి మహానగరాన్ని విభజన కారణంగా రాజధానిగా కోల్పోయిన విభజిత నూతన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు తమ రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించి ఆశాజనకంగా వినిపించిన పేరు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చే ఆదాయంలో హైదరాబాద్ మహా నగరం పోషించిన పాత్రను మనం మర్చిపోలేము. రాష్ట్ర అభివృద్ధికి హైదరాబాద్ నగరం నుండి వచ్చే ఆదాయం ఎంతో తోడ్పాటు చేసింది. అటువంటి ఆదాయం సమకూర్చే నగరాన్ని కోల్పోవడం వల్ల సహజంగానే ప్రజలలో ఒక రకమైన ఆందోళన ఉంది అనేది వాస్తవం. అలాంటి పరిస్థితుల్లో 2014 ఎన్నికలలో గెలిచి ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు నాయుడు అమరావతిని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి రాజధానికి ప్రకటించడంతో ప్రజలలో కొత్త ఆశలు చిగురించాయి. ఆ విధంగా రాష్ట్ర భవిష్యత్తు, ప్రజల భావోద్వేగాలతో ముడిపడి ఉన్న రాజధాని విషయంలో ఈ రోజు నీలి నీడలు కమ్ముకున్నాయి. ఎక్కడ చూసినా, ఏ వైపు చూసిన స్తబ్ధత నెలకొని ఉంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధాని లేకపోవడానికి కారణం ఎవరు ? ఈ ప్రశ్నకు సమాధానం ఎవరిని అడిగినా తమ తమ రాజకీయ అనుబంధాల ఆధారంగా చేసుకుని తమ అభిప్రాయాలు చెప్తారు. కాని ఒక్కసారి మన రాజకీయ ఇష్టాలు పక్కన పెట్టి ఒక సగటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా పౌరుడిగా ఆలోచిస్తే సరైన సమాధానం దొరుకుతుంది. దానికి కారణం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని సుస్పష్టంగా అర్థం అవుతుంది. ఈ రోజున ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకం తమ రాష్ట్రానికి రాజధాని ఏది అని ఎవరు అయిన అడిగితే 'ఇది' అని చెప్పుకోలేని దయనీయ స్థితిలో ఉండడానికి కారణం వీళ్ళు ఇద్దరు చేసిన, చేస్తున్న తప్పులు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు అమరావతి సమస్యకు సంబంధించి న్యాయ వ్యవస్థ ముందు దాఖలు చేసిన వాయిజ్యల విచారణ అనంతరం తీర్పు వెలువరిస్తు అమరావతినే రాజధాని అని వివరంగా స్పష్టం చేసిన కూడా హై కోర్టు తీర్పును బేఖాతరు చేస్తూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మళ్ళీ 3 రాజధానులకే కట్టుబడి ఉన్నామని అని ఇప్పటికీ అదే వాదన వినిపిస్తూ, ఎన్ని అవాంతరాలు ఎదురైనా 3 రాజధానుల కట్టి తీరుతాం అని ప్రగల్భాలు పలుకుతోంది. రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ మనకు ఇంకా 2024 వరకూ రాజధానిగా హైదరాబాదు ఉందని, కొనసాగించుకుందాం అన్న రీతిన మాట్లాడటం ప్రజలను విస్మయానికి, నిరాశకు గురి చేసింది. ఇప్పట్లో రాజధాని సమస్యకు ముగింపు పలికే ఆలోచన జగన్ మోహన్ రెడ్డికి లేదు అని ఈ సంఘటనలు రుజువు చేస్తున్నాయి. రాష్ట్ర భష్యత్తుతో వికృత రాజకీయ ఆటలు ఆడుతున్న జగన్ మోహన్ రెడ్డిని చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారు. ఇంకా వీళ్ళు చేసిన తప్పులను చర్చించే ముందు కొన్ని విషయాలు తెలుసుకుందాం.




**రాజధాని అంటే ఏమిటి ?**

ప్రజలు తెలుసుకోవాల్సిన విషయం రాజధాని అంటే కేంద్ర, రాష్ట్రాల స్థాయిలో ప్రభుత్వ పరిపాలనకు సంబంధించిన విషయం. ప్రజలకు దానికి సంబంధం లేదు. ప్రభుత్వ శాఖలు, చట్ట సభలు, న్యాయ వ్యవస్థలు అన్ని ఒకే చోట ఉంటే రాష్ట్ర స్థాయిలో జరిగే ప్రభుత్వ పరమైన, న్యాయ పరమైన కార్యకలాపాలు సమయానుకూలంగా జరుగుతుంది, త్వరతగిన ప్రభుత్వ, న్యాయ, చట్ట సభల మధ్య జరిగే రాకపోకలకు వెసులుబాటు ఉంటుంది కాబట్టి రాజధాని అనేది ఒక చోట ఉండటం అనేది రాజధాని అనే దాని వెనుక ఉన్న అసలు కారణం. అంతే కాని రాజధాని వల్ల ఆ ప్రాంతంలో ఉండే ప్రజలకు కానీ, ఆ దేశ, రాష్ట్ర ప్రజలకు కానీ ఎటువంటి ప్రయోజనం లేదు. ప్రభుత్వానికి పరిపాలనలో మాత్రమే లాభం.

**అమరావతి.. మంచి నిర్ణయమా..? కాదా..?**

పైన పేర్కొన్న విషయాల ఆధారంగా మనం ఆలోచిస్తే అమరావతిని రాజధానిగా నిర్ణయించడం మంచి నిర్ణయం అనే మనం ఒప్పుకోవాలి. ఎందుకంటే ఉదాహరణకు విశాఖపట్నం రాజధానిగా చేస్తే రాయలసీమ జిల్లాల్లో పని చేసే ప్రభుత్వ అధికారులకు కాని, ప్రజా ప్రతినిధులకు కాని పాలనపరమైన పనుల నిమిత్తం రాజధానికి రావాలి అంటే వచ్చిన పని కోసం ఒక రోజ (చిన్న పని అయితే), మరో రెండు రోజులు రాను, పోను ప్రయాణంలో సరిపోతుంది. అలా అయితే తమ ప్రాంత ప్రజలకు వారి అవసరార్థం అందుబాటులో ఉండటం కుదరదు. ఈ విధంగా చూసుకుంటే ప్రజలు ఇబ్బందులు పడతారు. అదే అమరావతి లాగా అన్ని ప్రాంతాలకు సమదూరంలో రాష్ట్రానికి మధ్యలో ఉంటే కొద్దో గొప్పో సమయం కలిసి వస్తుంది. ప్రభుత్వ ఉద్యోగులకు, అధికారులకు రోజులు, గంటల తరబడి ప్రయాణాలు చేసే శ్రమ తగ్గి మేలు జరుగుతుంది. (ముందే చెప్పుకున్నాం ప్రజలకు రాజధానికి సంబంధం లేదు అని కావున అది గుర్తు పెట్టుకోండి). ఇక్కడ ఇంకో విషయం అర్థం చేసుకోవాలి ముంబై, బెంగళూర్, చెన్నై లాంటి నగరాలు అయా రాష్ట్రాల మధ్యలో ఉన్నాయా అనే వితండ వాధం చేసే మేదావులు ఒకటి గుర్తుపెట్టుకోండి. ఆ రాష్ట్ర ప్రజలకు రాజధాని ఎంచుకొనే అవకాశం రాలేదు. వాళ్ళ ప్రాంతంలో కాలంతో పాటు కొన్ని ఉర్లు పెద్ద నగరాలుగా అభివృద్ధి చెందాయి. కావున అవే రాజధానులుగా కొనసాగించారు అంతే. మనకి మాత్రం కొన్ని ప్రత్యేక పరిస్థితులలో ఎంచుకొనే అవకాశం వచ్చింది అంతే. వాళ్ళకి వచ్చి ఉంటే వాళ్ళు కూడా ఇదే పని చేసే వాళ్ళు ఏమో ఎవరికి తెలుసు, ఎవరు చెప్పగలడు.

**చంద్రబాబు నాయుడు చేసిన తప్పులు :**

అమరావతి రాజధాని విషయంలో జరుగుతున్న గొడవకి ముమ్మాటికీ మొదటి ముద్దాయి చంద్రబాబు నాయుడే. విభజన చట్టం ప్రకారం 10 సంవత్సరాలు ఉమ్మడి రాజధానిగా ఉన్న హైదరాబాదులో ఉంటూ అక్కడి నుండే పాలన చేస్తూ అమరావతి రాజధానిని అభివృద్ధి చేసి అన్ని పనులు పూర్తి అయినాక ఇక్కడికి రావాలి కాని ఒక ఇటుక కూడా పేర్చకుండ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి వచ్చాడు. రాజధానికి అభివృద్ధికి ముడి పెట్టి అవసరానికి మించి రైతుల దగ్గర పంట భూములు తీసుకున్నాడు. ప్రభుత్వ పరిపాలన అవసరాలకు 33 వేల ఎకరాలు పచ్చని పంటలు భూమి ఎందుకు అనేది ప్రశ్నార్థకం?. ప్రభుత్వ పాలనకు సంబంధించి కావాల్సిన కట్టడాల నిర్మాణాలకు ఎంత వరకు కావాలో అంతా వరకు తీసుకుంటే సరిపోతుంది కదా. ఒకటి అర్థం చేసుకోండి నగరాలను నిర్మించలేము, అవి కాలానుగుణంగా అభివృద్ధి చెందుతాయి. అంతే కాని సైబరాబాద్ నేనే నిర్మించాను (నిజానికి దానికి పునాదులు పడింది కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా నేదురుమల్లి జనార్ధన రెడ్డి ఉన్న సమయంలో) అదే విధంగా అమరావతిని నిర్మించేస్తాను అంటే సాధ్యమవదు. సైబరాబాద్ కూడా అప్పటికే కొన్ని వందల సంవత్సరాల నుండి అభివృధి చెందుతూ వస్తున్న హైదరాబాద్ నగరానికి అనుకోని ఉండటం వల్ల కొంచెం తక్కువ సమయం పట్టింది పెట్టుబడులు ఆకర్షించడానికి కాని అమరావతి పరిస్థితి వేరు. అది అర్థం చేసుకోకుండా రైతుల దగ్గర వేల ఎకరాల భూములు తీసుకొని సింగపూర్, ఇస్తాంబుల్ వగైరా తరహా రాజధాని అంటూ ఉదరగొట్టి అప్పటి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పట్టించుకోకుండా ఆకాశానికి నిచ్చెన వేసిన చందంగా, నేల విడిచి సాము చేసిన మాదిరిగా ఆకాశ హర్మ్యాలు, చిహ్నాలుగా నిలిచే కట్టడాలు అని చెప్పి ఆకృతులు కోసం మేదోమధనలు అంటూ చాలా కాలం పాటు కాలయాపన చేశాడు. తరువాత కొన్ని కట్టడాలు కట్టిన కూడా అవి తాత్కాలికం అని చెప్పి, మాట్లాడితే 40 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉన్న వాడిని అని గొప్పలు చెప్పుకొనే వ్యక్తి చేసిన పెద్ద తప్పు. ఆ మాటే అమరావతి అనే ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తునీ ప్రశ్నార్థకం చేస్తూ జగన్ మోహన్ రెడ్డికి ఆయుధం అయ్యింది. ఉదాహణకు ఎవరు అయిన ఒక కొత్త ఇల్లు కట్టుకోవాలి అనుకునేవాడు మొదట ఒక ఇంటిని కట్టుకొని ఇది తాత్కాలికం ఇందులో ఉంటూ ఇప్పుడు శాశ్వత ఇల్లు కట్టుకుంటాను అని బుద్ధి ఉన్నాడు ఎవడు అయిన చెప్తాడా. అలాగే సింగపూర్ తరహా రాజధాని, ఆకాశ హర్మ్యాలు మనకి ఎందుకు. మనకి కావాల్సింది మన రాష్ట్ర భౌగోళిక, ఆర్థిక పరిస్థితులు, సంస్కృతి అద్దం పట్టేలా, మన జీవన శైలికి సరిపడేలా ఉండే రాజధాని. ఇది ఎలా ఉంది అంటే పులిని చూసి నక్క వాతలు పెట్టుకుంది అని తెలుగులో ఉన్న సామెత లాగా ఉంది.

**జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న తప్పులు :**

ప్రతిపక్ష నేతగా ఆనాడు అసెంబ్లీలో అమరావతి రాజధానిగా నాకు, మా పార్టీ ఎమ్మెల్యేలకు సమ్మతమే అని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి 2019 ఎన్నికలలో గెలిచిన తరువాత కొన్ని నెలలకే అమరావతి మీద పిల్లి మొగ్గలు వెయ్యడం మొదలు పెట్టాడు. పరిపాలన వికేంద్రీకరణ కోసం అంటూ, హైదరాబద్ విషయంలో చంద్రబాబు నాయుడు చేసిన తప్పు నేను చెయ్యను అంటూ అభివృద్ధి వికేంద్రీకరణ అంటూ మూడు రాజధానులు నిర్మిస్థాను అంటూ కొత్త రాగం అందుకున్నాడు. కాని తను చెప్పిన దానికి పూర్తి వ్యతిరేకంగా ఇప్పటికే అభివృద్ధి చెందిన విశాఖపట్నంలో రాష్ట్ర సచివాలయం (ఇదే నిజమైన పరిపాలన విభాగం అది ఎక్కడ ఉంటే అదే రాజధాని) పెడతాను అన్నాడు. అంటే మళ్లీ అభివృద్ధిని కేంద్రీకరించినట్టేగా. నిజంగా తన ఆలోచన అభివృద్ధి వికేంద్రీకరణ అయితే రాష్ట్ర సచివాలయం శ్రీకాకుళంలోనో లేదా కర్నూల్ లో పెట్టాలి. అప్పుడే కదా నిజమైన అభివృద్ధి కర్నూల్ లో జరుగుతుంది. పైగా ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ నుండి ఇప్పటి నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రులుగా ఎక్కువ శాతం రాయలసీమ నుండే అయిన కూడా అభివృద్ధి చెందలేదు అనే బాధని రాయలసీమ ప్రజలకు తీర్చడం స్వయాన రాయలసీమ బిడ్డ అయిన జగన్ మోహన్ రెడ్డి బాధ్యత కదా. ఇంకా హైకోర్టు కర్నూల్ లో పెడతాను అంటాడు కాని హైకోర్టు పెట్టడం వల్ల అది ఉన్న ప్రాంతంలో జరిగే అభివృధి ఎంటో జగన్ మోహన్ రెడ్డికే తెలియాలి. నిజానికి హై కోర్టు ఎక్కడ ఉండాలో నిర్ణయించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు లేదు అనేది వాస్తవం. ఇప్పటికే అమరావతిలో హైకోర్టు పెట్టడం వల్ల అది మార్చడం అంతా సులువు కాదు, సాధ్యం కూడా కాదు. అయినా తనకు లేని అధికారం తను ఎలా ఉపయోగిస్తాడు అనేది జవాబు లేని ప్రశ్న. అసెంబ్లీ విషయంలో కూడా సమాధానం లేని ప్రశ్న సంవత్సరానికి 3 సార్లు మాత్రమే సమావేశాలు జరిగే అసెంబ్లీ ఉండటం వల్ల అమరావతిలో జరిగే అభివృధి ఎంటో జగన్ మోహన్ రెడ్డి బుర్రకే తెలియాలి. తన మూడు రాజధానుల ఆలోచనకు ప్రజలలో మద్దతు కూడపెట్టడానికి అమరావతిని ఒక కులానికి అంటగట్టడం, మూడు రాజధానులను వ్యతిరేకించే వాళ్ళని ఉత్తరాంధ్ర, రాయలసీమ అభివృద్ధికి వ్యతిరేకులుగా చిత్రీకరించడం, అమరావతి రైతులను డబ్బులు ఇస్తే వచ్చే నటులు అంటూ అవమానించడం, ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే కార్యక్రమాలు తన మీడియా, అనుచర గణాన్ని అడ్డుపెట్టుకొని చేశాడు.

**పరిపాలన వికేంద్రీకరణ అంటే ఏమిటి ?**

మన రాజ్యాంగం ద్వారా నిర్మితమైన మన భారత దేశ ప్రభుత్వ పరిపాలన వ్యవస్థలో కేంద్ర, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి అంటూ వికేంద్రీకరణ ఇప్పటికే జరిగింది. దానికి బలం చేకూరుస్తూ గ్రామ స్థాయిలోని పంచాయితీలకు కూడా అధికారాలు వికేంద్రీకరణ అనేది చేసిన కూడా రాజకీయ కారణాలు చేత సరిగ్గా అమలు జరగడం లేదు. జరపడం లేదు అధికారంలో ఉన్న వాళ్ళు అంటే ఇంకా బాగుంటుంది. వాటిని అమలు చేస్తే చాలు గ్రామాలలో ఉన్న వాళ్ళు కూడా తమ గ్రామాల్లోనే ప్రభుత్వ సేవలు అందుకుంటారు. ఇంకా న్యాయ వ్యవస్థ విషయానికి వస్తే హై కోర్ట్ కి అనుసంధానంగా జిల్లా న్యాయ స్థానాలు అని ఇప్పటికే ఉన్నాయి. కావాలి అంటే ప్రాంతీయ స్థాయిలో బెంచ్ ఏర్పాటు చేసుకోవచ్చు. మన రాష్ట్రంలో అయితే విశాఖ, కర్నూల్ నగరాలలో బెంచ్ ఏర్పాటు చేస్తే ఉపయోగంగా ఉంటుంది. ఇది నిజమైన పరిపాలన వికేంద్రీకరణ అంటే.

**రాజధానికి అభివృద్ధికి సంబంధం ఉందా ?**

ఇప్పుడు అభివృద్ధి విషయానికి వస్తే అన్ని రంగాల పరిశ్రమలు ఒకే చోట కేంద్రీకృతం కాకుండా వివిధ ప్రాంతాలలో అక్కడి వనరులు ఆధారంగా చేసుకొని దానికి అనుసంధానం అయిన పరిశ్రమలు, దానికి సంబంధించిన ప్రభుత్వ శాఖల ప్రాంతీయ కార్యాలయాలు ఏర్పాటు చెయ్యోచ్చు. ఉదాహరణకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో శ్రీకాకుళం జిల్లాలో పలాస, సోంపేట లాంటి చోట్ల జీడిపప్పు పంట సాగు అధికంగా చేస్తారు అలాంటి చోట జీడిపప్పు ఆధారం చేసుకొని చేసే వ్యాపార పరిశ్రమల స్థాపన చేస్తే అక్కడి యువతకి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు వస్తాయి అంతే కానీ రాజధాని తీసుకువెళ్ళి శ్రీకాకుళం దగ్గరలో విశాఖలోనో లేకపోతే శ్రీకాకుళం పట్టణాన్ని రాజధాని చేస్తే ఉత్తరాంధ్ర అభివృధి అయిపోదు. అలా అయిపోతే ఈ రోజు విశ్వనగరంగా ఉన్న హైదరాబాద్ నగర పక్కనే ఉన్న రంగారెడ్డి, మెదక్, మహబూబ్ నగర్ లాంటి జిల్లాలు ఎందుకు అభివృద్ధి చెందలేదు. రాజధానికి అభివృద్ధికి ఎటువంటి సంబంధం లేదు. అందువల్ల ప్రజలు అర్థం చేసుకొని ప్రభుత్వాలను అడగల్సింది అభివృద్ధి చెయ్యమని కాని రాజధాని కావాలి అని కాదు. చెయ్యాల్సిన నినాద "రాజధాని ఒక్క చోట, అభివృధి అన్ని చోట్ల".

అమరావతిని రాజధానిగా నిర్ణయించిన సమయం నుండి స్పష్టతతో, రైతులకు అండగా నిలిచి, ప్రజల శ్రేయస్సు కోసం, రాష్ట్రా భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకొని, ఆలోచనతో నిలబడిన నాయకులు, పార్టీల గురించి వచ్చే ఆర్టికల్ లో తెలుసుకుందాం.

Written by :
– సురేష్ చంద్ర
(Twitter ID:- @SureshChandrAAA)

# జనసేన ఆవిర్భావ సభ చిరస్థాయిగా మిగిలిపోవాలి

(మొదటిపేజీ తరువాయి)

వెళ్తున్నారు. జనసేన పార్టీ స్థాపించినప్పుడు ఆయన ఎన్నో అవమానాలు, ఇబ్బందులకు గుర య్యారు. అయినా ఆ రోజు దేనికోసమైతే పార్టీ ఏర్పాటు చేశారో.. ఈ రోజుకీ వాటికే కట్టుబడి ఉన్నారు. ఈ రోజు ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు గా మధ్యతరగతి, పేద కుటుంబాల నుంచి వచ్చిన వ్యక్తులు పోటీ చేయగలుగుతున్నారంటే దానికి కారణం ఆయన పార్టీ స్థాపించడమే.

**పర్మిషన్ ఇవ్వకున్నా సభ జరిగి తీరుతుంది**

సభ నిర్వహణ కోసం మన పార్టీ నాయకులు పోలీసు శాఖ పర్మిషన్ల కోసం ప్రయత్నిస్తున్నారు. వాళ్లు ఇస్తారనే నమ్మకం ఉంది. ఒక వేళ రాజకీయ ఒత్తిళ్లతో అనుమతులు ఇవ్వ డానికి నిరాకరించినా.. సభ మాత్రం జరిగి తీరుతుంది. అందులో ఎలాంటి సందేహం లేదు. ఈ సభా వేదిక నుంచి మన అధినేత ఏం మాట్లాడతారా అని ప్రజలందరూ ఎంతో ఆసక్తితో ఎదురు చూస్తున్నారు. పార్టీ భవిష్యత్తు కార్యాచరణ, మనం ఏ మార్గంలో నడవాలి? రాజకీయ పరంగా ఎలాంటి నిర్ణయాలు తీసు కోవాలనే దానిపై పవన్ కళ్యాణ్ ప్రసంగిస్తారు. ఇతర పార్టీల్లా జనసేన పార్టీ ఓటు బ్యాంకు రాజకీయాలు చేయదు. ప్రజాసమస్యలపై మాత్రమే పోరాటం చేస్తుంది. అందుకు నిదర్శ నమే సార్వత్రిక ఎన్నికల్లో ఓడిపోయిన నాలుగు నెలలకే భవన నిర్మాణ కార్మికుల కోసం రోడ్ల మీదకు వచ్చాం. ఈ సభను అందరూ సొంత కార్యక్రమంలా భావించి విజయవంతం చేద్దాం.

**రెచ్చగొడతారు.. రెచ్చిపోవద్దు..**

సభకు ఆటంకం కలిగించడానికి చాలా మంది ప్రయత్నిస్తారు. మాటలతో రెచ్చగొడతారు, ఇబ్బంది పెట్టాలని చూస్తారు. రాజకీయాల్లో ఇవన్నీ సహజం. జనసేన నాయకులు గానీ, జనసైనికులు గానీ, వీరమహిళలు గానీ వారి ఉచ్చులో పడొద్దు. ఎక్కడా కూడా సహనం కోల్పోవద్దు. ఇంత పెద్ద స్థాయిలో మీటింగ్ జరుగుతుంటే అసూయతో రగిలిపోయి తప్పుడు ప్రచారాలు చేస్తారు. మీరు మాత్రం ఇంట్లో సొంత కార్యక్రమం చేస్తున్నట్లు హుందాగా వ్యవహరించండి. ఈ సమావేశం గురించి రాష్ట్ర ప్రజలందరికీ తెలిసేలా చర్యలు తీసుకోండి. సోషల్ మీడియాలో ప్రచారం చేయండి. స్థానికంగా మీడియా సమావేశాలు ఏర్పాటు చేయండి. అన్ని జిల్లాల నుంచి వచ్చే జనసైనికులను ఆహ్వానించడమే కాకుండా.. మన నాయకులు, కార్యకర్తలను సమావేశానికి తీసుకెళ్లేలా ప్రణాళిక రూపొందించుకోవాలి. సభ విజయవంతం అయ్యేలా ప్రతి ఒక్కరు సమష్టిగా కృషి చేయాలని" కోరారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ కృష్ణా జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్, రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల గాంధీ, రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు, సహ కార్యదర్శి పోతిరెడ్డి అనిత, మచిలీపట్నం ఇంఛార్జ్ బండి రామకృష్ణ, పామర్రు, గుడివాడ నియోజకవర్గాల స్థానిక సంస్థల ఎన్నికల ఇంఛార్జులు తాడిశెట్టి నరేష్, బూరగడ్డ శ్రీకాంత్, బొలిశెట్టి వంశీ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ పాలనకు చరమగీతం పాడేద్దాం

(మొదటిపేజీ తరువాయి)

నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో జనసేన పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణం, ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న క్రియాశీలక సభ్యత్వం, మార్చి 14న పార్టీ ఆవిర్భావ దినోత్సవ ఏర్పాట్లకు గురించి కార్యకర్తలకు పలు సూచనలు చేస్తూ 2024 ఎలక్షన్స్ లో పవన్ కళ్యాణ్‌ని ముఖ్యమంత్రిగా చేసుకుని అంధకారంలో ఉన్నటువంటి ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్ళడానికి ప్రతి ఒక్క కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. అలాగే ఈ అసమర్థ వైసిపి ప్రభుత్వపు ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ఎండగడుతూ ప్రజలను చైతన్య పరుస్తూ, ప్రజా పోరాటాలు చేస్తూ గుంతకల్ నియోజకవర్గంలోని జనసేన నాయకులు ప్రజలకు చేరువ అవ్వాలని పిలుపునిచ్చారు. మరీ ముఖ్యంగా ప్రతి ఒక్క జనసైనికుడు, జనసేన నాయకులు భద్రతా భవితవ్యం గురించి ఆలోచన చేసి క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమాన్ని పవన్ కళ్యాణ్ చేపట్టారు, కావున జనసేన శ్రేణులు అందరూ అరుదైన అవకాశాన్ని అందిపుచ్చుకుని సమాజానికి, కుటుంబానికి భద్రత కల్పించాలని పేర్కొన్నారు. ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర, కార్యదర్శి కిరణ్, సహాయ కార్యదర్శి జీవన్, గుత్తి మండల అధ్యక్షుడు చిన్న వెంకటేశులు, పామిడి మండల అధ్యక్షుడు ధనుంజయ, గుంతకల్ మండల అధ్యక్షుడు కురువ పురుషోత్తం, చిరంజీవి యువత జిల్లా అధ్యక్షులు పాటిల్ సురేష్, పెద్ద ఎత్తున నియోజకవర్గం జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొని విజయవంతం చేశారు.

## రాయదుర్గంలో జనసైనికుల ఆత్మీయ సమావేశం




**రాయదుర్గం (జనస్వ రం) :** అనంతపురం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు టి.సి వరుణ్ జిల్లా వ్యాప్తంగా నియో జకవర్గాల వారీగా సమీ క్ష సమావేశాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా రాయదుర్గం నియోజకవర్గంలో జన సైనికుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి హాజరై క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం గురించి మాట్లాడుతూ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం నమోదు చేసుకోవాలని కోరారు. అదేవిధంగా గత సంవత్సరం ఎవరైతే క్రియాశీలక సభ్యులుగా ఉన్నారో వారు తమ సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకోవాల్సిందిగా తెలిపారు. అలాగే కొత్త సభ్యత్వం తీసుకోలేని వారు కూడా తీసుకోవాలని కోరారు. రెన్యూవల్ చేసుకున్నవారు ఎవరైనా దురదృష్టవశాత్తు ప్రమాదాలలో మృతి చెందితే వారికి రూ.5 లక్షల సహాయం.. అదే విధంగా ప్రమాదాలలో ఎవరైనా గాయపడితే 50 వేల రూపాయల వరకు ఆర్థిక సహాయం అందుతుందన్నారు. రాయదుర్గం నియోజకవర్గ ఇంచార్జ్ మంజునాథ్ గౌడ్ మాట్లాడుతూ రాజకీయం డబ్బుతో ముడిపడిన వ్యవస్థ అని రాజకీయలవైపు కన్నెత్తి చూడలంటేనే భయపడేవారిని సైతం ఎంతో మంది యువకులకు ఆవకాశం కల్పించిన పార్టీ జనసేన అని అన్నారు.

గ్రామాలు అభివృద్ధి చెందాలంటే యువతలో ప్రశ్నించే తత్వం రావాలని అప్పుడే అవినీతి జరగకుండా పారదర్శకంగా అభివృద్ధి పనులు సక్రమంగా జరుగు తాయని తెలిపారు. నేటి వ్యవస్థ మార్పుకోసం జరుగుతున్న ఉద్యమాల్లో యువతరమే సింహ భాగంగా సాగుతుందని భావి భారత నిర్మాణం యువత చేతుల్లోనే ఉందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రదానకార్యదర్శి నాగేంద్ర, కార్యదర్శులు కిరణ్ కుమార్ జనసేన నాయకులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

### శింగనమల, తాడిపత్రి నియోజకవర్గాలలో
## టి.సి వరుణ్ పర్యటన



**శింగనమల, (జనస్వరం) :** మండల కేంద్రంలోని వాసవి కల్యాణ మండపంలో శింగనమల తాడపత్రి నియోజకవర్గాల జనసేన పార్టీ కార్యకర్తల సమావేశాన్ని జిల్లా సంయుక్త కార్యదర్శి బొమ్మన పురుషోత్తం రెడ్డి, నియోజకవర్గ నాయకుడు సాకే మురళీకృష్ణల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్య క్షులు టి.సి.వరుణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, తాడి పత్రి ఇంచార్జ్ శ్రీకాంత్ రెడ్డి, నాయకులు పెండ్యాల హరి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు టి.సి.వరుణ్ మాట్లాడుతూ కార్యకర్తల శ్రేయస్సు కొరకే పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ లోతుగా ఆలోచించి 500 రూపా యలతో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. భవిష్యత్తులో ఏదైనా ప్రమా దం జరిగితే జనసేన పార్టీ కార్యకర్తల కుటుంబాలు ఇబ్బందులు పడకూడదని దూరదృష్టితో ఇన్సూరెన్స్‌తో కూడిన సభ్యత్వ నమోదును పవన్ కళ్యాణ్ ప్రారం భించారు. 2024 ఎన్నికల్లో పవన్ కళ్యాణ్‌ని సీఎంగా చేయాలన్నదే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ధ్యేయంగా పని చేయాలన్నారు. జనసేన పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపి చూపిస్తామన్నారు. అనంతరం వివిధ గ్రామాల నుండి వచ్చిన యువకులను జనసేన పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నందున రాష్ట్రవ్యాప్తంగా జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు మార్చి 14న పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, కార్య దర్శులు సంజీవ రాయుడు, చోప్ప చంద్ర, కిరణ్ కుమార్, సింగనమల మం డల అధ్యక్షులు ఓబులేసు, ప్రవీణ్ కుమార్, సంతోష్, దండు హరి, మధు, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నారీస్వరం

### కొత్త తరం రాజకీయ ప్రస్థానం
# "జనసేన"

రాహువు పట్టిన పట్టొకసెకెండు అఖండమైతే లోకభాందవుడసలే లేకుండాపోతాడా "గుంటూరు శేషేంద్ర శర్మ గారు చెప్పినట్లు ఒక్క ఓటమి జనసేనను జనానికి చేరువ కాకుండా ఒక్క క్షణం కూడా ఆపలేక పోయింది. ఒక్కో ఏడాది బలపడుతూ, ప్రత్యర్థులను బయపెడుతూ సమస్య ల పట్ల స్పందిస్తూ, సాధనకై పోరాటం చేస్తూ కుల, ధన స్వామ్య రాజకీయా లకు ధీటుగా సామాన్యుని రాజకీయ చైతన్యంతో 8వ వసంతంలోకి అడుగు పెడుతోంది. అధికార దర్పం చూపిస్తూ కులం, ధనం పేరిట కోటలు, కోట రీలు నిర్మించుకుంటూ అధికారానికి దారులు వేసుకుంటూ నువ్వో - నేనో అనుకునే చాటు మాటు ఒప్పందాలతో, చీకటి బంధాలతో మూడో రాజకీయ ప్రత్యామ్నయాన్ని ఎదగనీయకుండా అడ్డుకునే పరిస్థితిని అధిగమించి జనం గుండెల్లో నేడు స్థానం ఏర్పరుచుకున్నది. సామాన్య జనం తమ బాధ్యతను, హక్కులను మర్చిపోతున్న తరుణంలో సామాన్యుని ప్రశ్నించే గళంగా నేనున్నానంటూ, నవ, యువ రాజకీయ వ్యవస్థగా 14 మార్చి, 2014న ఎన్నో ఆశయాలతో, సిద్ధాంతాలతో ప్రారంభమైన జనసేన మహాప్రస్థానం 7 సంవత్సరాల ప్రయాణంలో ఎన్నో సవాళ్లు, ఒడిదుడుకులు, అవమానాలు. ఎదుర్కోలేక చేసే మాటల దాడులు, ఓటములు, ఓటమిని మరిపించిన ఎన్నో సమస్యల సాధనలు. సేవా కార్యక్రమాలు చేస్తూ పార్టీ ఆవిర్భావం నుండి ఎన్ని పరిణామాలు జరిగినా, రాజకీయ సమీకరణాలు మారినా, ఆశించిన ఫలితాలు రాక భంగపడినా అధినేత ఆత్మ స్థైర్యమే జనసైనికులూ నింపుకొని, ఓటమికి కృంగిపోకుండా అలుపెరుగని యోధుల వలె ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ తమ గళాన్ని వినిపిస్తూ అహర్నిశలు పార్టీ అభివృద్ధి కొరకు కృషి చేస్తున్నారు".

"ఒకడు పుష్పహారాల బరువుతో పొంగిపోతాడు. ఒకడు గాయాలు లెక్కపెట్టుకుంటూ ఉప్పొంగిపోతాడు" శేషేంద్ర శర్మ గారు కవితా సంపుటిలో చెప్పినట్లు ఓటమి చేసిన గాయాన్ని సమస్యల కోసం పోరాడుతూ మాన్పుకున్న అలుపెరుగని ప్రస్థానం జనసేన పార్టీది. భవన నిర్మాణ కార్మికుల సమస్యలు, రాజధాని అమరావతి రైతులకు అండగా, సుగాలి ప్రీతికి జరిగిన అన్యాయం, కరోనా అపత్కాలంలో కొండంత అండగా జనసేవ, రహదారుల నిర్మాణం కోసం, రైతులకు కోసం, స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ, దివీస్, ఎన్నో సమస్యలపై పోరాటం చేస్తూ ప్రజల పక్షాన నిలబడింది. సార్వత్రిక ఎన్నికలు చేసిన ఖాళీని పంచాయితీ ఎన్నికలు మంచి ఫలితాలతో భర్తీ చేశాయి. విజయం అడుగులకు ధైర్యం నిచ్చింది. మాటలకు స్థైర్యం పెంచింది. చేతలకు మరింత బలం వచ్చింది. పట్టుదల పెరిగింది. రాజకీయంలో వుండే ప్రతి నాయకుడికి ఎంతో కొంత పేరు ప్రఖ్యాతులు ఉంటాయి కానీ జనసేన పార్టీ పరిస్థితి వేరు. సినీ రంగంలో మకుటం లేని మహారాజుగా కోట్ల మంది అభిమానులు ఆయన సొంతం. వృత్తి పరంగా, జనసేన అధినేతగా ఆయనకు ఉన్న బాధ్యతలను గౌరవించాలి. జోడు గుర్రాల స్వారీ అంత సులువు కాదు. ఏ విషయంలో అయినా బాధ్యతాయుతంగా స్పందించడం ముఖ్యం. పార్టీ పట్ల మనకెంత నిబద్ధత ఉన్నదో పార్టీ అధినేతగా లక్షల మంది నమ్మకాన్ని గెలిపించటం ఆయనకు పెద్ద బాధ్యత అన్ని విషయాల్లో స్పష్టతతో సాగే అధినేతను మరో ఆలోచన లేకుండా అనుసరించటం ముఖ్యం. దశాబ్దాలుగా రాజకీయ ఆధిపత్యం చెలాయిస్తున్న నాయకుల కుటిల నీతిని తట్టుకొని ఒక ప్రత్యేకమైన స్థానం ఏర్పరుచుకొని సరైన రాజకీయ ప్రత్యామ్నయంగా ఎదుగుతూ అవకాశవాద రాజకీయాలకు, దగాకోరు, మోసపూరిత వాగ్దానాలకు తావు లేని రాజకీయం చేయటం సామాన్యమైన విషయం కాదు. ఓటమిని ధిక్కరించి గెలుపుకు బాటలు వేసుకుంటూ, సేవా కార్యక్రమాలు చేయటమే కాదు అంతకు మించిన నిస్వార్థ రాజకీయం చేస్తూ సాగిపోతుంది. కులం పునాదుల మీద ధనం పెట్టుబడిగా మీడియా చేస్తున్న అసత్య ప్రచారాలను, మాటల దాడులను సామాజిక మాధ్యమాల వేదికగా జనసైనికులు ఎదుర్కోవడం జనసేనకు అతి పెద్ద బలమైతే క్షేత్ర స్థాయిలో ప్రజల సంక్షేమం కోసం, సమస్యల కోసం పోరాడుతున్న నిస్వార్థ జనసైన్యం కలిగిన జనసేన రానున్న రోజుల్లో ప్రత్యర్థుల కుట్రలను ఎదుర్కొంటూ అధికారం అందుకునే దిశగా రాజీ లేని రాజకీయం చేస్తూ, రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తూ జనం గుండెల్లో నిలిచిపోతుంది ఇది తథ్యం. గెలుపంటే నోట్ల కట్టలే ముఖ్యం అని భావించే రాజకీయలకు విరుద్ధంగా, అభిమానులే ధనంగా కార్యకర్తలే సైన్యంగా విలువలతో కూడిన రాజకీయమే పరమావధిగా నూతన ఒరవడికి శ్రీ కారం చుట్టి, నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి చెక్కుచెదరని సంకల్పంతో మొక్కవోని ధైర్యంతో నడుస్తూ మన సమాజంలో, రాజకీయాల్లో మార్పు రావాలంటే ఆలోచనల్లో మార్పు తప్పని సరి. జవాబుదారీ రాజకీయ వ్యవస్థకు నాంది పలుకుతూ బాధ్యత నిండిన మన భాగస్వామ్యం ఇవ్వటం తప్పని సరి. భావితరాలకు భవిష్యత్తు జనసేననే ఆధారం అవుతుంది. అధినేత కలలు కన్న అవినీతి రహిత, కుల, మత ప్రస్థావన లేని, భాషలని గౌరవిస్తూ, ప్రాంతీయ భేదాలు లేని జాతీయ భావాలతో పాటు ప్రకృతిని పరిరక్షించే అభివృద్ధి ప్రస్థానంతో మన రాజకీయ ప్రస్థానం అధికారం వైపు సాగినప్పుడే అంతిమ లక్ష్యం నెరవేరుతుంది. అదే మన తక్షణ కర్తవ్యం.

- టీం నారీస్వరం

## ప్రతిభవంతులకు బడ్జెట్లో నిధులు కేటాయించాలి

### జనసేన నాయకులు గోగన ఆదిశేషు



**బాపట్ల, (జనస్వరం) :** బాపట్ల జనసేన పార్టీ కార్యాలయంలో దివ్యాంగుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెండు సంవత్సరాలు కూడా బడ్జెట్ ని కేటాయించలేదు. ఈనెల ఏడో తారీఖు సోమవారం జరుగుతున్న అసెంబ్లీ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు రాష్ట్ర బడ్జెట్లో వెయ్యి కోట్లు కేటాయించాలని, దివ్యాంగుల 2016 హక్కుల చట్టం కూడా పైనున్న ఈ రెండు అంశాలను అసెంబ్లీలో అమలు చేయాలి. సీఎం వైఎస్ జగన్ ని జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గంటా నాగమల్లేశ్వరరావు, దేవిరెడ్డి శ్రీనివాసరావు, షేక్ సుభాని, వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

### చెంబేడు గ్రామంలో

## జనసేనపార్టీ జెండాను ఆవిష్కరణ



**సూళ్లూరుపేట, (జనస్వరం) :** నెల్లూరు జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గ ఇంచార్జి ఉయ్యాల ప్రవీణ్ ఆధ్వర్యంలో పెళ్లకూరు మండలం, చెంబేడు గ్రామంలో ఏర్పాటు చేసిన జనసేన జెండాను జనసేన నెల్లూరు సిటీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆవిష్కరించారు. తదనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కి పూలమలవేసి స్థానిక నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గ ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్, సర్వేపల్లి నియోజకవర్గ నేత బొబ్బేపల్లి సురేష్ నాయుడు, జిల్లా నేత పావుజెన్నీ చంద్రశేఖర్ రెడ్డి, యువనేత కాకు మురళి రెడ్డి, విద్యార్థి నేత చెరుకూరి హేమంత్ రాయల్, జిల్లా వీరమహిళలు పోలంరెడ్డి ఇందిర రెడ్డి, షేక్ ఆలియా, చింతంరెడ్డి శిరీష రెడ్డి, పెళ్లకూరు మండల ప్రెసిడెంట్ మల్లం విజయ్, మండల నాయకుల అరిగేల శివ, సురేష్, పురుషోత్తం, చంద్ర, చెంబేడు గ్రామ జనసైనికుల పాల్గొన్నారు.

## అత్తిలిలో జనసేన క్రియాశీలక సభ్యత్వ




**పశ్చిమగోదావరి (జనస్వరం) :** అత్తిలి నియోజకవర్గంలో జిల్లా కార్యదర్శి అన్నం విశ్వప్రభు నాయకత్వంలో క్రియాశీలక సభ్యత్వం విధివిధానాలు, అవశ్యం గురించి జనసైనికులకు వివరిస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దేశంలో ఏరాజకీయ పార్టీకూడా ఇంతవరకు కార్యకర్తల సంక్షేమం కోసం ఆలోచించలేదని, కేవలం జనసేన పార్టీకి మాత్రమే చెల్లిందని, ఈ అవకాశాన్ని ప్రతీఒక్క కార్యకర్త వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న వాళ్లకి అనుకోకుండా ఎటువంటి ప్రమాదం అయినా జరిగితే వైద్య ఖర్చుల నిమిత్తం రూ.50 వేలు, మరణించినట్లయితే వారి కుటుంబానికి రూ.5 లక్షలు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గంటా నాగరాజు, బదేటి కృష్ణ, బదేటి త్రినాధ్, పుప్పాల కుమారి, గూడపాటి రాకేష్, జవ్వాది రామ్ ప్రసాద్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు మీరేస్తారా.. మమ్మల్ని వేయమంటారా?

### జనసేనపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి



**శింగనమల, (జనస్వరం) :** మండల కేంద్రంలోని వాసవి కల్యాణ మండపంలో జనసేన పార్టీ కార్యకర్తల సమావేశం జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి బొమ్మన పురుషోత్తం రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు టి సి వరుణ్, జిల్లా ఉపాధ్యక్షులు పెండ్యాల హరి, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, జిల్లా కార్యదర్శులు సంజీవ రాయుడు, చొప్పా చంద్ర, జిల్లా సంయుక్త కార్యదర్శి కిరణ్ కుమార్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్‌లు మాట్లాడుతూ శింగనమల నియోజకవర్గం ఎస్సీ రిజర్వుడు అయినప్పటికీ అభివృద్ధికి ఆమడ దూరంగా ఉందన్నారు. గార్లదిన్నె నుండి నియోజకవర్గ కేంద్రానికి రావాలంటే రోడ్డు దుస్థితి అధ్వానంగా ఉందని ఇంకా గ్రామాలకు వెళ్ళే రోడ్లు ఏవిధంగా ఉంటాయో అర్థం అవుతుందన్నారు. మండల స్థాయి అధికారుల చేతుల్లో అధికారం లేకుండా చేసి వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారన్నారు. వైసిపి నాయకులు అధికార దాహంతో సొమ్మును కూడ గట్టుకునే యత్నాలు చేస్తున్నారని, ఎన్నికల ముందు రైతులకు అనేక హామీలు గుప్పించి అధికారం వచ్చిన తర్వాత రైతులకు స్ప్రింక్లర్లు, డ్రిప్పులు పైపులు ఇవ్వకుండా రైతులను దగా చేస్తున్నారన్నారు. ప్రతి జన సైనికుడు క్రియాశీలక సభ్యుడుగా నమోదు చేసుకోవాలని, ప్రతి కార్యకర్తకు భరోసా ఉండాలని 2024 ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ ను సీఎంగా చేయాలన్నదే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పని చేయాలన్నారు.

పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో భూకబ్జాలు, దోపిడీలు, దౌర్జన్యాలు, అరాచకాలు ఎక్కడా చేయలేదని కష్టపడి సినిమాలు తీస్తూ సంపాదించి పార్టీ కోసం కార్యకర్తల కోసం ఖర్చు చేస్తున్నారన్నారు. దీన్ని చూసి అధికార ప్రతిపక్ష పార్టీలు ఓర్వలేక పోతున్నాయని, జనసేన పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించి చూపిస్తామన్నారు. అనంతరం నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి యువకులకు కండువాలు కప్పి జనసేన పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో తాడి పత్రి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీకాంత్ రెడ్డి, నియోజకవర్గ కార్యదర్శి మురళీకృష్ణ, నియోజకవర్గ మండల అధ్యక్షులు, కార్యదర్శులు, శింగనమల మండల అధ్యక్షులు తోట ఓబులేసు, నాయకులు దండు హరి, మధు, సాయి కుమార్, సంతోష్, ప్రవీణ్ తది తరులు పాల్గొన్నారు.

### జనసైనికుల ఆధ్వర్యంలో

## బైకు ర్యాలీ, ఆత్మీయ సమావేశం



**ఉరవకొండ (జనస్వరం) :** ఉరవకొండ నియోజకవర్గంలో జిల్లా కార్యదర్శి గౌతమ్ కుమార్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా క్రియాశీలక సభ్యత్వం, మార్చి 14వ తేదీన జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ మీటింగ్ గురించి, జిల్లా అధ్యక్షులు టిసి.వరుణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు చిలకం మధుసూదన్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు. క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం గురించి మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం నమోదు చేసుకోవాలని కోరారు. అదే విధంగా గత సంవత్సరం ఎవరైతే క్రియాశీలక సభ్యులుగా ఉన్నారో వారు తమ సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకోవాల్సిందిగా తెలిపారు. అలాగే కొత్త సభ్యత్వం తీసుకోలేని వారు కూడా తీసుకోవాలని కోరారు. రెన్యూవల్ చేసుకున్నవారు ఎవరైనా దురదృష్టవశాత్తు ప్రమాదాలలో మృతి చెందితే వారికి రూ.5 లక్షల రూపాయల సహాయం.. అదే విధంగా ప్రమాదాలలో ఎవరైనా గాయపడితే రూ.50 వేలు వరకు ఆర్థిక సహాయం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, ప్రధానకార్యదర్శి నాగేంద్ర, జిల్లా కార్య దర్శులు కిరణ్ కుమార్, నియోజకవర్గ మండల అధ్యక్షులు చంద్రశేఖర్, నగేష్, కేశవ, గోపాల్, సుదీర్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ జెండా దిమ్మెల ప్రారంభం

**జగ్గయ్యపేట, (జనస్వరం) :** కృష్ణా జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గం, వత్సవాయి మండలం పోలంపల్లి, కంభంపాడు గ్రామంలో జనసేన పార్టీ జెండా దిమ్మెలను కృష్ణాజిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు, కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు బొలియశెట్టి శ్రీకాంత్ సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నలభై సంవత్సరాల నుండి ఏ పార్టీ కూడా కార్యకర్తల శ్రేయస్సు గురించి ఆలోచించలేదని పవన్ కళ్యాణ్ కార్యకర్తల గురించి ఆలోచించి క్రియాశీలక సభ్యత్వం లాంటి గొప్ప కార్యక్రమానికి నాంది పలికారని జగ్గయ్యపేట నియోజకవర్గంలో జనసేన జెండా ఎగురవేయాలని, పవన్ కళ్యాణ్‌ని సీఎంను చేయడమే మన లక్ష్యం అని, ఆ దిశగా కార్యకర్తలు అడుగులు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాడీసా మురళి కృష్ణ, జిల్లా సంయుక్త కార్యదర్శి ఈమని కిషోర్ కుమార్, మూడు మండల అధ్యక్షులు, తులసి బ్రహ్మం, రేంగండ్ల వెంకటరామయ్య, తునికపాటి శివ జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.



# గడప - గడపకు క్రియాశీలక సభ్యత్వం



**కైకలూరు, (జనస్వరం) :** జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ అడుగు జాడలలో నడుస్తూ తమవంతు పార్టీ బలోపేతం కోసం కష్టపడి పని చేస్తూ 2019 నుండి అనేక సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ తమదైన శైలిలో పేరు పొందిన వాటిల్లో కైకలూరు నియోజకవర్గ ముదినేపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామం ఒక్కటి. జనసేన పార్టీ మలిదిశ క్రియాశీలక సభ్యత్వం నమోదు కార్యక్రమం క్రిందటి నెల 21వ తేదీన పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారు. చివర తేదీ దగ్గర పడడంతో జనసేన క్రియాశీలక సభ్యతం గురించి గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజల నుండి అనూహ్య స్పందన రావడం సంతోషమని, చాలా మంది జనసేన పార్టీ సభ్యత్వం తీసుకున్నారని తెలిపారు. పవన్ కళ్యాణ్ ప్రవేశ పెట్టిన జీవిత బీమా గురించి కూడా ప్రజలకి వివరించారు. జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి వారు ధన్యవాదాలు తెలిపారు. రానున్న ఎలక్షన్లో పవన్ కళ్యాణ్‌కి కూడా ఒక్క ఛాన్స్ ఇస్తామని, ఈసారి తప్పకుండ జనసేన పార్టీని గెలిపించుకుంటామని ప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి జనసైనికులు పాల్గొన్నారు.

# వాడవాడలా మహిళా దినోత్సవ వేడుకలు

### విజయనగరం చిరంజీవి యువత ఆధ్వర్యంలో..



అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం అయ్యన్నపేట జంక్షన్ వద్ద విజయనగరం జిల్లా చిరంజీవి యువత ఆధ్వర్యంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు త్యాడ రామకృష్ణారావు(బాలు) మహిళా దినోత్సవం వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక అయ్యన్నపేట జంక్షన్ వద్ద కేవలం మహిళలుకు మెగావైద్య శిబిరాన్ని నిర్వహించారు. శ్రీ సాయి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నుంచి ప్రముఖ వైద్యులు డాక్టర్ సింధూరి వద్దాధి వచ్చిన మహిళలుకు తనిఖీలు నిర్వహించి, ఉచితంగా మందులు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, విజయనగరం అసెంబ్లీ ఇంచార్జ్ పాలవలస యశస్వి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరంజీవి యువత సేవలు వెలకట్టలేనివని, సమాజానికి చేసే సేవల్లో మెగాఫ్యామిలీ అభిమానులు సమాజంలో ముందుంటారని, మహిళా దినోత్సవం సందర్భంగా ఇలా వైద్య శిబిరాన్ని నిర్వహించి, ఇలా మహిళలును సత్కరించటం అభినందనీయమని అంటూ విజయనగరం జిల్లా చిరంజీవి యువత చేసేసేవలను ఆమె కొనియాడారు. విజయనగరం జిల్లా చిరంజీవి అధ్యక్షుడు, జనసేన సీనియర్ నాయకుడు త్యాడ రామకృష్ణారావు(బాలు) మాట్లాడుతూ చిరంజీవి, పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లటమే లక్ష్యంగా చిరంజీవి యువత పనిచేస్తుందని, అఖిల భారత చిరంజీవి యువత వ్యవస్థాపకులు రవణం స్వామినాయుడు, రాష్ట్ర చిరంజీవి యువత అధ్యక్షుడు పి.భవానీ రవికుమార్ సారధ్యంలో మరెన్నో సేవాకార్యక్రమలే లక్ష్యంగా ముందుకెళ్తామని అన్నారు. అనంతరం పాలవలస యశస్వితోపాటు జనసేన ఝాన్సీ వీరమహిళలు తుమ్మి లక్ష్మీ రాజ్, గంట్లాన పుష్పకుమారి, మాతాగాయత్రి, పద్మశ్రీ దాస్, భారతి, డాక్టర్ సింధూరిలకు విశిష్ట అతిథులుగా హాజరైన శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ పెద్దలు ఎడ్ల గణేష్, కర్రోతు ఈశ్వరప్రసాద్‌ల చేతుల మీదుగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘసేవకులు అంబులెన్స్ శివ, అనిల్, శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు పతివాడ నారాయణ రావు, జిల్లా చిరంజీవి యువత, జనసేన యువనాయకులు సారికి మురళి మోహన్, కొయ్యాన లక్ష్మణ్ యాదవ్, చెల్లూరి ముత్యాల నాయుడు, సారికి విశ్వనాధ్, హుస్సేన్ ఖాన్, లాలిశెట్టి రవితేజ, కిలారి ప్రసాద్, మిడతాన రవికుమార్, వై. నలమరాజు, కొమ్మూజి సాయి, ఉదయ్, రవికుమార్, పైడిరాజు, సూరిబాబు, ఆలబోయిన శివ, తదితరులు పాల్గొన్నారు.

### హనుమకొండలో..




ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి ఆకుల సుమన్ ఆదేశాల మేరకు జిల్లా కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీరమహిళలు కేక్ కట్ చేసి మిఠాయులు పంచిపెట్టారు. వీర మహిళలు మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాలలో మహిళల దూసుకుపోతున్నా, అన్ని రంగాలలో పురుషులకు ధీటుగా మహిళలు ముందుకు వెళుతున్నా కూడా ఎక్కడో ఒకచోట మహిళలు వివక్షకు గురవుతూనే ఉన్నారు. లింగ సమానత్వం లేకపోవడమే అందుకు ప్రధాన కారణంగా కనిపిస్తుంది. లింగ సమానత్వం పై అవగాహన కల్పిస్తూ లింగ సమానత్వం సాధించే దిశగా ముందుకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ అధ్యక్షులు బైరి వంశీ కృష్ణ, ఉపాధ్యక్షులు తాళ్లపెల్లి బాలు గౌడ్, కార్యదర్శి, శేషాద్రి సందీప్, యువజన విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబెర్ వస్కులా నిఖిల్ చోప్రా, వరంగల్ జిల్లా నాయకులు గోపు నవీన్, మనోజ్, అనిల్, దయాకర్, కుమార్, శివ, అనుదీప్, నర్సంపేట నాయకులు మెరుగు శివకోటి, వీరామహిళలు స్వప్న, అనిత, ఆశజ్యోతి, సుమలత, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

### పిఠాపురంలో..




కనులు తెరిచిన క్షణం నుంచి.. బంధం కోసం బాధ్యత కోసం.. కుటుంబం కోసం.. అందర్నీ కనుపాపలా తలచి, ఆత్మీయత పంచి, తనవారి కోసం అహర్నిశలు కష్టించి, వారిని సహించి, వారి భవిష్యత్తు గురించి, తన ఇంటిని నందనవనం చేసే స్త్రీ మూర్తికి.. పాదాభివందనం!! తన కుటుంబం కోసమే కాకుండా నేటి మహిళ సమాజం, దేశం కోసం కూడా తన శక్తి సామర్థ్యాలను పంచుతోంది. మహిళా సాధికారత దేశానికి, సంస్కృతికి గర్వకారణం. అన్ని రంగాల్లో ఆకాశమే హద్దుగా మహిళలు ఎదుగుతున్నారు. ఎన్నో రకాలుగా మహిళలు ఏదో ఒకచోట తమ కార్తవ్యన్ని నిర్వర్తిస్తూనే ఉంటారు. పుట్టినప్పట్టి నుంచి ప్రాణం పోయే వరకు తానంటేనే సేవ.. అనేలా ప్రతి ఒక్క విషయంలో పురుషులకు తోడు నిలుస్తుంటారు స్త్రీలు. వీటికి ప్రతిఫలంగా తనకంటూ కాస్తంత ప్రేమ.. ఓదార్పు.. తోడు మాత్రమే కోరుకుంటుంది. కొంచెం ప్రేమను చూపిస్తే చాలు లెక్కలేనంత సంతోషంతో మునిగిపోతుంది. అలాంటి మహిళలకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు చెప్పుకునే సమయం ఇది. స్త్రీ సమానత్వం, సాధికారతలే మన సమాజ ప్రగతికి మూలమని జనసేనపార్టీ ఆవిర్భావ దినం నుంచీ జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నమ్ముతున్న సిద్ధాంతం. ప్రతి రంగంలోనూ తన సత్తా చాటుతూ సమాజ ప్రగతికి, కుటుంబ సంక్షేమానికి సమానం కంటే ఎక్కువ బాధ్యతను నిర్వర్తిస్తోన్న స్త్రీ మూర్తులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అన్ని రంగాలలో పురోగమిస్తున్న మహిళలందరికీ పిఠాపురం జనసేన నాయకులు సత్యప్రసాద్ దేశినీడి శుభాకాంక్షలు తెలియజేశారు.

### మందమర్రిలో..

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలో మార్కెట్ ఏరియాలో మహిళలతో కేక్ కటింగ్ చేసి స్వీట్స్ పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జనసేన పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ, మాయ రమేష్ మాట్లాడుతూ దేవతలుగా పూజించే స్త్రీలను ఈ సమాజం అత్యాచారం, అవమానం శాపమై పీడిస్తున్నాయి. సమాజ



నిర్మాణంలో సగ భాగమైన స్త్రీ సమానత్వమే మన ప్రగతికి మూలం, సమాజంలో మహిళకు రక్షణ లేకుండా పోయింది. రాష్ట్ర ప్రభుత్వం మహిళలపైన మహిళల రక్షణకే ఒక్క జీఓ తీసుకురావాలని జనసేనపార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ వీర మహిళా మూర్తులు బత్తుల సుజాత, గంగాభవాని, షాహిన్, నాగలక్ష్మి, సరిత, ప్రశాంతి, దివ్య, శ్వేత పాల్గొన్నారు.

### విజయవాడలో..



జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ సతీమణి విజయలక్ష్మి కేక్ కటింగ్ చేశారు. అనంతరం నగర కమిటీ సభ్యులకు పలువురు మహిళలకు శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ మహిళా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్నారని, మహిళా సాధికారత కోసం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగర కమిటీ సభ్యులు సయ్యద్. మోబినా, పాల.రజని, దుర్గ రాణి, విజయ కుమారి, అలియా బేగం, డివిజన్ అధ్యక్షులు తిరుపతి అనూష, మల్లెపు విజయ లక్ష్మీ, జనసేన వీర మహిళలు యలమంచిలి.నందిని చౌదరి అనిత, తులసి, భాను, తదితరులు పాల్గొన్నారు.

## రాప్తాడులో జనసేన జెండా ఎగురేస్తాం

### జనసేన నాయకులు

**రాప్తాడు (జనస్వరం) :** అనంతపురం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు టి.సి వరుణ్ జిల్లాలోని నియోజకవర్గాల వారీగా సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా రాప్తాడు నియోజకవర్గంలోని పాములాయి గ్రామంలోని కల్యాణ మండపంలో జనసేన పార్టీ కార్యకర్తల సమావేశాన్ని మండల అధ్యక్షులు గంట రామాంజి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు టి.సి వరుణ్ మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గం గత పాలకుల వల్ల అభివృద్ధి చెందక నిర్లక్షతకు గురైందన్నారు. వైసీపీ చేసే అరాచాలకు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. ప్రతి ఒక్కరూ క్రియాశీలక సభ్యత్వ నమోదు చేయించుకోవాలని తెలియజేశారు. అలాగే రాష్ట్రంలో అత్యధిక క్రియాశీలక సభ్యత్వ నమోదు చేయించిన రాష్ట్ర ప్రధాన కార్యక్రమాల కార్యదర్శి భవానీ రవి కుమార్‌ను అభినందించారు. భవానీరవికుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జనసేనపార్టీ సిద్ధాంతాలను, పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి జనసేన పార్టీ బలోపేతం కృషి చేయాలని కోరారు. రాప్తాడు ఇంచార్జ్ సాకే పవన్ కుమార్ మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ దౌర్జన్యాలు, రౌడీయిజం రోజు రోజుకి పెరుగుతున్నాయని వారికి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. వైసీపీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి అధికారంలోకి రావడం కోసం అబద్ధపు హామీలు ఇచ్చి, ప్రజల ఓట్లతో అందలం ఎక్కి ఆ తర్వాత ప్రజలను పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం తన స్వంత గ్రామం తోపుదుర్తికి సరైన రోడ్డు లేదని, ఇంకా నియోజకవర్గాన్ని ఏ విధంగా అభివృద్ధి చేస్తారన్నారు. జిల్లా ఉఫాధ్యక్షులు జయ రాంరెడ్డి మాట్లాడుతూ గత పాలకుల వల్ల నియో జకవర్గం ఫ్యాక్షన్ రాజకీయాలకు బలైందని, వేల మంది సామాన్య ప్రజలు వారి కుటుంబాల ఆధి పత్య పోరుకు బలయ్యారన్నారు. ప్రముఖ జాకీ కంపెనీ స్థానిక ఎమ్మెల్యే కక్కుర్తి వాటాల కోసం ఈ రోజు ఆ కంపెనీ చెన్నైకి తరలిపోయిందన్నారు. జిల్లా ఉఫాధ్యక్షుడు అంకె ఈశ్వరయ్య మాట్లాడుతూ రానున్న రోజుల్లో జనసేన పార్టీని ఆదరించి ఓట్లు వేయాలని కోరారు. పార్టీ అధికారంలోకి వస్తే సామాన్యుడు కష్టపడే రోజులు ఇక ఉండవన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, కార్యదర్శులు, మండల అధ్యక్షులు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.



### విద్యార్థుల సమస్యల పరిష్కారానికి
## జనసేన పోరాటం



**మధిర, (జనస్వరం) :** ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం జనసేన పార్టీ విద్యార్థి విభాగం నాయకులు వేముల వినయ్ కుమార్ విద్యార్థిని, విద్యార్థులకు మీరు చదువుతున్న ప్రైవేట్ లేదా ప్రభుత్వ స్కూల్ లో కానీ కాలేజ్ లో కానీ మీకు ఎటువంటి సౌకర్యాలు లేకపోయినా, ఎటువంటి ఇబ్బందులకు గురైన ఈ నెంబర్ కు 8688635552 వాట్సాప్ ద్వారా లేదా ఫోన్ చేసి తెలియ చేయవచ్చున్నారు. ఆ సమస్యలను క్షేత్రస్థాయిలోకి తీసుకువెళ్ళి సమస్య పరిష్కా రానికి జనసేన విద్యార్థి విభాగం పోరాటం చేసి సమస్యకు పరిష్కారం చూపు తుందని తెలియజేసారు.

# మండపేట - ద్వారపూడి రోడ్డు కోసం జనసేన దీక్ష




మండపేట (జనస్వరం) : నాలుగేళ్లుగా మండపేట ద్వారపూడి రహదారి దుస్థితి కోసం రాష్ట్ర ప్రజలకు తెలియనిది కాదు. రోడ్డు అధ్వాన్న స్థితిని ప్రజలు ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వానికి అనేక రూపాల్లో ధర్నాలు రాస్తారోకోలు నిరసనలు చేసి చేసి అలసి పోయారు. ఇదే రోడ్డు బాగుచేయాలని కొంతమంది సామాజిక కార్యకర్తలు రాష్ట్రపతి, కేంద్ర రహదారుల శాఖ కార్యాలయాలకు కూడా ఆన్ లైన్ ద్వారా విజ్ఞాపన పత్రాలు చెరవేసిన సందర్భాలు సైతం లేకపోలేదు. అయా సందర్భాల్లో ఢిల్లీ నుండి వచ్చిన ఒత్తిళ్లకు అధికారులు నామ మాత్రంగా మాత్రమే స్పందించి మమ అనిపించుకున్నారు. ఇదే బాటలో స్థానిక ప్రజా ప్రతినిధి కూడా వ్యవహరిస్తున్నారని ప్రజలు మండి పడుతున్నారు. ప్రజలు, ప్రయాణికులు, వాహన దారులు సోషల్ మీడియాలో పెట్టే చివాట్లకు మెలకువ వచ్చి అప్పటికప్పుడు రూ 57 లక్షల నిధులతో కంకర బూడిదతో భారీ గోతులు పూడ్చి చేతులు దులుపుకున్నారు. ప్రజలేమైపోతే మాకేంటి అన్న విధంగా ఇక్కడి నాయకుల తీరు ఉందని ప్రజలు బాహాటంగానే విమర్శిస్తున్న ఎంత మాత్రం చలనం లేక పోవడం ఆశ్చర్యకరంగా ఉందని సీనియర్ సిటిజన్స్ పేర్కొంటున్నారు. ఈ నేపధ్యంలో ప్రజల కోసం ప్రజల కష్టాలను తమ కష్టంగా భావించి ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న జనసేన పార్టీ ఆది నుండి రోడ్డు కోసం ప్రభుత్వానికి తన గళం వినిపిస్తూనే ఉంది. రోడ్డు పరిస్థితి మెరుగు పరచాలని కోరుతూ జనసేన పార్టీ తం పున ఆ పార్టీ మండల కన్వీనర్ కుంచే దుర్గా ప్రసాద్ 20 రోజుల క్రితం జిల్లా కలెక్టరును కలిసి విన్నవించారు. సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ ఆర్ అండ్ బి అధికారులను పిలిచి తక్షణమే బీటీ రోడ్డు నిర్మించాలని 20 రోజుల్లో పని పూర్తి చేసి నాకు తెలియ పరచాలని కలెక్టర్ ఆదేశాలు ఇవ్వడంతో కుంచే దుర్గా ప్రసాద్ లేని పక్షంలో తాను నిరాహార దీక్ష చేస్తానని కలెక్టరు ముందే ఆయన తెగేసి చెప్పారు. ఈ నేపథ్యంలో ఇచ్చిన మాట అధికారులు నిలబెట్టు కోలేక పోయారు. కలెక్టర్ ఎదురుగానే నిరాహార దీక్ష చేస్తానని సవాల్ విసిరిన ప్రసాద్ మాట ప్రకారం ఆర్ అండ్ బి అధికారుల తీరుకు నిరసనగా సోమవారం ఇప్పనపాడు గ్రామంలో గ్రామ ప్రజలతో కలిసి నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ తమ గ్రామాన్ని అనుసంధానిస్తూ వెళ్లే మండపేట ద్వారపూడి రోడ్డు దుస్థితిని మళ్లీ తెర మీదకు తెచ్చారు. ఈ రోడ్డు నిర్మించడానికి అధికారులు టెండర్లకు ఆహ్వానిస్తునే ఉన్నారన్నారు. ఏడాదిన్నర కాలంగా గ్రామ ఫోన్ రికార్డింగ్ లా అధికారులు ఇదే మాట చెప్పడం సిగ్గుగా అనిపించడం లేదా అని ప్రశ్నించారు. గుత్తేదారు టెండర్లకు రాకపోతే అధికారులే చొరవ తీసుకుని యుద్ధ ప్రాతిపదికన రోడ్డు పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించిన ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోక పోవడం దారుణంగా ఉందని విమర్శించారు. పైగా రోడ్డు సమస్య పరిష్కారం అయిందని గ్రీవెన్స్ ద్వారా తనకు మెసేజ్ చేయడం ఆశ్చర్యకరంగా అనిపించిందన్నారు. రోడ్డు విషయంలో ఎందుకింత జాప్యం జరుగుతోందో అర్థం కావడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. సాక్షాత్తు కలెక్టరు మాటకు కూడా ఆర్ అండ్ బి అధికారులు విలువ ఇవ్వకపోవడం వెనుక ఆంతర్యం అంతుపట్టడం లేదన్నారు. కొన్ని నెలల క్రితం రూ.57 లక్షలతో బూడిద కొట్టి పోయారని నిధులన్నీ బూడిద పాలయ్యాయే ఫలితం మాత్రం లేదన్నారు. రహదారి వెంట వెళ్లే వాహనాల రాకపోకలకు దుమ్ము దట్టంగా గాలిలో కలిసి తద్వారా ఇళ్లల్లోకి వచ్చి పడుతుందన్నారు. తినే ఆహార పదార్థాల్లో కూడా దుమ్ము పడి అన్నం తింటుంటే నోటికి హితవు కాని పరిస్థితుల్లో ఇప్పనపాడు ప్రజలు జీవనం సాగిస్తున్నారని వివరించారు. ఇటువంటి దయనీయ పరిస్థితులు నెలకొన్నా ప్రజాప్రతినిధులు గాని అధికారులు గాని నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని దుమ్మెత్తి పోశారు. దుమ్ము ధూళి పడిన ఆహార పదార్థాలు తింటూ ఎంత కాలం జీవించాలని ప్రశ్నించారు. ప్రజలు ఆరోగ్యకరంగా, సంతోషంగా ఉంటేనే ప్రభుత్వాలను గుర్తుపెట్టుకుంటారన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తెరగాలని హితవు పలికారు. ప్రభుత్వ తీరు తెన్నులు ఇదే విధంగా ఉంటే భవిష్యత్తులో ఎదుర్కోబోయే పరిణామాలకు సిద్ధంగా ఉండాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు మొద్దు నిద్రలోంచి లేచి ప్రజల సమస్యలు పరిష్కరిస్తే మంచిదని హితవు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### విజయవాడ 48వ డివిజన్‌లో
## జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమం



విజయవాడ, (జనస్వరం) : జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం కార్యక్రమం విజయవాడ 48వ డివిజన్ అధ్యక్షులు వెంకట రమణ కొరగంజి ఆధ్వర్యంలో ఆంజనేయ వాగు సెంటర్ వినాయకుడి గుడి దగ్గర జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజయవాడ నగర అధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధి, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ పోతిన వెంకట మహేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా 100వ సభ్యత్వం డివిజన్ లో ఉన్న యువకుడుకి అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు నగర కార్యదర్శి వేవిన నాగరాజు, పార్టీ సీనియర్ నాయకులు పలి శెట్టి ఉమా, ఇలిపిల్లి మురళి, బెవర సత్యనారాయణ, చిరంజీవి శ్రీను, బెవర మంగారావు, ధార్మిక మండలి సభ్యులు రఘు బాబు, సీనియర్ నాయకులు మరుపిళ్ళ సింహాచలం, నోచర్ల పవన్ కళ్యాణ్, దాసిన జగదీష్, తమ్మిన చక్రవర్తి, దిండి నాని, గూడేల దుర్గారావు, ఆవుల ఆనంద్, దుక్క సాంబా, కొరగంజి సాంబ, సింగంశెట్టి రాము, తమ్మిన శంకర్ బాబు, కొమరపురి శాంతారావు, దుర్గాసి లోకేష్, మంతెన దుర్గా ప్రసాద్, పీసా వెంకటేష్, కుందూరి రాజు, దుక్క గోపి, తమ్మినవెంకటేష్, కత్తిక నాగరాజ్, కొతువరపు పూర్ణ చందర్ రావు, పూసర్ల నరసింహారావు, బొల్లి నీలం, బొల్లి అప్పారావు, పిల్ల నాగరాజు, జనసైనికులు, వీర మహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### విశాఖలో అక్రమ గ్రావెల్ తవ్వకాలపై
## జనసేన నాయకులు నిరసన



పెందుర్తి, (జనస్వరం) : విశాఖపట్నం జిల్లా 88 వార్డ్, పెందుర్తి నియో జకవర్గం, నరవ గ్రామంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు వబ్బిన జనార్దన్ శ్రీకాంత్ వారి ఆధ్వర్యంలో అక్రమ క్వారీ తవ్వకాలపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్ మీడియాతో మాట్లాడుతూ దశాబ్దాల కాలం నుంచి అనేక ప్రభుత్వాలు మారినప్పటికీ నరవలో గ్రావెల్ స్మగ్లింగ్ జరుగుతుందని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాజకీయ నాయకుల చేతుల్లో అధికారులు కీలుబొమ్మలుగా మారారని ఎద్దేవా చేశారు. వీటి వల్ల భూగర్భ జలాలు తగ్గుతాయని, భవిష్యత్తులో ఈ ప్రాంతంలో నీరు దొరకడం కష్టం అవుతుందని, కొండ ప్రాంతాల నుంచి నీరు చెరువులు చేరకుండా ఈ గుంతలు అడ్డుపడతాయని, జనసేన పార్టీ ఉంది కాబట్టి ఈ అక్రమ తవ్వకాలపై గళము వినిపించామన్నారు. ఈ అక్రమ గ్రావెల్ తవ్వకాలు ఆపకపోతే జనసేన పార్టీ తరపున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. జనసేన నాయకులు వబ్బిన శ్రీకాంత్ మాట్లాడుతూ ఇంటి దొంగల్ని ఈశ్వరుడైన పట్టుకోలేడని మా గ్రామంలో ఉన్న కొంతమంది నాయ కులు అక్రమ తవ్వకాలకు పాల్పడిన వారి సొంత లేఅవుట్లు రోడ్లుకి, వారి వ్యాపారాలు చేసుకోవడానికి ఉపయోగించుకున్నారని, ఈ విషయంపై ప్రభుత్వ అధికారులకు తెలిపిన నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని, దయచేసి మీడియా ప్రతినిధులు ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మా భూముల్ని, భవిష్యత్తులో మా ప్రజలు పడబోతున్న సమస్యలపై దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోబ్బరి శీను, బొడ్డు నాయుడు, గవరా శ్రీను, ఒమ్మిఅప్పలరాజు, గోపి, ప్రవీణ్, తేజ, శివ, జనసైనికులు పాల్గొన్నారు.

## జనసైనికుడి కుటుంబానికి పరామర్శ



గుంతకల్లు, (జనస్వరం) : 2019 నుండి జనసేన పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ పార్టీ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిన జనసైనికుడు కావలి రవికుమార్ అస్వస్థతకు గురై హఠాత్తుగా కొన్ని రోజుల క్రితం చనిపో యిన విషయాన్ని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి వాసగిరి మణికంఠ, స్థానిక నాయకులు బండి శేఖర్ ద్వారా తెలుసుకున్న అధ్యక్షులు టి.సి వరుణ్ జిల్లా పర్యటన భాగంగా గుంతకల్ నియోజకవర్గ పర్యటనలో ఉన్నప్పుడు స్వయానా అమరుడైన కావలి రవి కుమార్ ఇంటికి వెళ్లి వారి కుటుంబసభ్యులను పరా మర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి అతి చిన్న వయసులోనే మరణించిన నిరుపేద కుటుం బానికి చెందిన నిస్వార్థ జనసైనికుడు కావలి రవికుమార్ కుటుంబానికి పార్టీ ఏదో రకంగా భవిష్యత్తులో అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఇలాంటి కష్టమైన పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని కార్యకర్తలకు అండగా ఉండాలని కొణిదెల పవన్ కళ్యాణ్ క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమాన్ని చేపట్టారు. కావున ప్రతి ఒక్క జనసైనికుడు కుటుంబ భద్రతను దృష్టిలో ఉంచుకుని సభ్యత్వ నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.

### కొత్తవలస మండలంలో
## జనసేన పార్టీలోకి భారీగా చేరికలు



కొత్తవలస, (జనస్వరం) : మండలంలో శృంగవరపుకోట నియోజకవర్గ నాయకులు పెదిరెడ్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి చేతుల మీదుగా 90 మందికి పైగా మహిళలు, యువకులు జనసేనపార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పాల్గొని జనసేనపార్టీలో చేరిన యువకులు, మహిళలు మాట్లాడుతూ భావిత రాల భవిష్యత్ కోసం నిరంతరం శ్రమిస్తున్న జనసేనాని పవన్ కళ్యాణ్ భావజా లం నచ్చి జనసేనపార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందని, ఇకపై తమ వంతు జనసేనపార్టీకి నిరంతరం కృషి చేస్తామని పవన్ కళ్యాణ్‌ని ముఖ్య మంత్రిగా చూడాలని కోరుకుంటున్నామని తెలియజేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేనపార్టీ విజయనగరం జిల్లా ఇంచార్జ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి పాల్గొన్నారు. ఈ సందర్భంగా యశస్వి మాట్లా డుతూ ఇలా యువకులు, మహిళలు చేరడం జనసేన పార్టీ మరింత బలం చేకూరుతుందని, ఇది జనసేన పార్టీకి శుభ సూచకమని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు వబ్బినా సత్తిబాబు, రవి కుమార్, మలవలస శ్రీను, జిల్లా నాయకులు లాలిశెట్టి రవితేజ, జిల్లా యువ జన నాయకులు లోకల్ బాయ్ ప్రసాద్, నియోజకవర్గ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండపేట - ద్వారాపూడి రోడ్డు నిర్మాణం చేపట్టాలి
### రెండో రోజు దీక్షలో జనసేన నాయకులు

మండపేట, (జనస్వరం) : మండపేట – ద్వారాపూడి రోడ్డు నిర్మాణం జరిగే వరకూ ప్రజా ఉద్యమం కొనసాగుతూనే వుంటుందని మండపేట మండల జనసేన పార్టీ అధ్యక్షులు కుంచె ప్రసాద్ పేర్కొన్నారు. మండపేట – ద్వారపూడి రోడ్డును అధికారులు తక్షణమే నిర్మించాలని కోరుతూ గ్రామస్థులతో కలిసి చేపట్టిన రిలే దీక్షలు మంగళవారం నాటికి రెండో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ప్రజా సమస్యలు ప్రభుత్వానికి పట్టడం లేదని విమర్శించారు. ఎంతో మంది ఎన్నో విధాలుగా రోడ్డు కోసం పోరాడుతూనే ఉన్నప్పటికీ ప్రభుత్వంలో మాత్రం చలనం రావడం లేదన్నారు. స్పందించే వరకు అనునిత్యం తాము పోరాటం సాగిస్తూనే ఉంటామన్నారు. రెండో రోజు దీక్షల్లో ప్రసాద్‌తో పాటు సిహెచ్.నాని, వల్లూరి సత్య ప్రసాద్, పెనుమాకుల రాజు, పచ్చిమళ్ల గంగరాజు, పలివేల శ్రీనివాస్, గుత్తుల పద్మావతి, ఎస్. శ్రీను, తిరుసూల బాసి, రిమ్మలపూడి చిన్న, ఒలిపల్లి చిన్న, ఓలిపల్లి రాజు, సంకరాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.




# కట్టువపల్లి గ్రామంలోని పాఠశాలను బాగు చేయాలి



దొరవారి సత్రం, (జనస్వరం) : సూళ్లూరుపేట నియోజక వర్గం దొరవారి సత్రం మండలం కట్టువపల్లి గ్రామంలోని హరిజనవాడ ప్రాథమిక పాఠశాల గురించి అక్కడ ఉన్న మండల అధ్యక్షులు దువ్వూరు సనత్ కుమార్, జనసైనికులు పర్యటించి హరిజనవాడ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ప్రాథమిక పాఠశాల ఎంత దారుణమైన స్థితిలో ఉంది. పిల్లలు పాఠాలు నేర్చుకోవాల్సిన గదిలో గేదెలు మూత్రం, మందుబాబుల గ్లాసులతో తరగతి గదులు నిండి ఉన్నాయి ఇదివరకే స్కూల్లో సందర్శించిన అధికార పార్టీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య స్కూల్ బాగు చేస్తామని ఇచ్చి మూడు సంవత్సరాలు గడిచిందని కనీసం ఇటు వైపు చూడలేదని గ్రామస్తులు జనసైనికులు తెలిపారు. ఇక్కడ పిల్లలు చదువుకోడానికి దొరవారి సత్రం హైస్కూల్‌కి వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నారు. అతి త్వరలో స్కూల్ గురించి అధికారులను కలిసి వినతి పత్రం అందజేసి ఈ స్కూల్ బాగుచేసే వరకు జనసేన పార్టీ నిరంతరం కృషి చేస్తుందన్నారు.

# సభా ప్రాంగణానికి దామోదరం సంజీవయ్య చైతన్య వేదికగా నామకరణం

### జనసేనపార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్

**అమరావతి, (జనస్వరం) :** పేద దళిత కుటుంబం నుంచి ఉన్నత స్థాయికి వెళ్లి, రాజకీయాల్లో కడవరకు నీతి, నిజాయితీలతో బతికిన మహోన్నత వ్యక్తి దామోదరం సంజీవయ్య పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు.. ఆయన స్ఫూర్తిని ప్రతి ఒక్కరిలో నింపాలనే సంకల్పంతో అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ ఆవిర్భావ సభ ప్రాంగణానికి "దామోదరం సంజీవయ్య చైతన్య వేదిక"గా నామకరణం చేశారని ఆయన వెల్లడించారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం, పార్టీ భవిష్యత్తు కార్యచరణ ప్రకటించడం కోసం ఒక రాజకీయ పార్టీగా సభను నిర్వహించుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంటుంటే ఇన్ని ఇబ్బందులు, ఆటంకాలు కల్పించడం చాలా దురదృష్టకరమన్నారు. గత నెల 28వ తేదీన సభకు అనుమతి, బందోబస్తు కోసం డీజీపీ కార్యాలయానికి లెటర్ రాస్తే ఇప్పటికి అనుమతి లభించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మంగళగిరి పార్టీ కార్యాలయంలో బుధవారం సాయంత్రం జరిగిన మీడియా సమావేశంలో నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. "సభకు చక చక ఏర్పాట్లు జరుగుతున్నాయి. సభ నిర్వహణకు 12 కమిటీలు నియమించుకున్నాం. అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రసంగం కోసం లక్షల మంది తరలివస్తారని తెలిసీ ప్రభుత్వం సృష్టిస్తోన్న ఆటంకాలు వర్ణనాతీతం. రాజకీయ ఒత్తిళ్లతో సభ కోసం ఇప్పటికే మూడు ప్రాంతాలు మార్చుకోవాల్సి వచ్చింది. చివరకు మంగళగిరి నియోజకవర్గం ఇప్పటం గ్రామస్థులు పెద్ద మనసుతో సభ నిర్వహణకు స్థలాన్ని ఇచ్చారు. వారికి పార్టీ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నాం.

**ఎవరెన్ని ఆటంకాలు కల్పించినా సభను విజయవంతం చేస్తాం**

ఆవిర్భావ సభకు సహాయ, సహకారాలు అందించాలని కోరుతూ గత నెల 28న డిజీపీ కార్యాలయానికి ఉత్తరం అందించాం. లెటర్ ఇచ్చి10 రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు అటునుంచి ఎటువంటి సమాధానం రాలేదు. సభకు అనుమతుల కోసం మా పార్టీ నాయకులు అనేక మంది పోలీసు ఉన్నతాధికారులను కలిశారు. ఫోన్లు చేశారు, ఇ మెయిల్స్ పంపించారు. జిల్లా ఎస్పీ గారిని కలవడానికి వెళితే నాలుగు గంటలు వెయిట్ చేయించి కలవకుండానే వెళ్లిపోయారు. జిల్లా కలెక్టర్‌కి అప్లికేషన్ పెట్టినా ఎక్కడ నుంచి కూడా కనీస స్పందన రాలేదు. నిన్న మొన్నటి వరకు పోలీస్ శాఖ నుంచి స్పందన వస్తుందని ఎదురు చూశాం. ఇప్పటికీ రాకపోవడంతో పార్టీ పెద్దలతో చర్చించాం, పవన్ కళ్యాణ్‌ని సంప్రదించాం. అందరి సలహా మేరకు సభకు అనుమతులు కోసం హైకోర్టులో పిటిషన్ వేయాలని నిర్ణయించుకున్నట్లు అనుమతి రాకముందు మీడియాతో మాట్లాడుతూ మనోహర్ అన్నారు. మా పార్టీ నాయకులు, జనసైనికులు, వలంటీర్లు ఉన్నారు. సభను సజావుగా నిర్వహించేందుకు 12 కమిటీలు పనిచేస్తాయి. రాష్ట్ర చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో సభను విజయవంతం చేసుకుంటాం.

**జనసైనికులతో పెట్టుకోవద్దు**

పార్టీ భవిష్యత్ కార్యాచరణ, క్షేత్రస్థాయిలో బలోపేతం, ముందుముందు ఎటువంటి కార్యక్రమాలు చేయబోతున్నాం వంటి అంశాలపై పవన్ కళ్యాణ్ పార్టీ శ్రేణులకు వివరించడం కోసం సభను ఏర్పాటు చేసుకుంటే దానికి ఇన్ని ఆటంకాలు సృష్టించడం బాధాకరం. మొండి వైఖరి,



విపరీత ధోరణితో ఉన్న ముఖ్యమంత్రి ఆలోచన విధానంలో మార్పు వస్తుందని ఆశించాం. అది ఎక్కడ కూడా కనిపించలేదు. ప్రభుత్వంలో చాలా మంది అనుభవజ్ఞులైన పెద్దలు ఉన్నారు. అధికార యంత్రాంగం ఉంది. మీలాంటి పెద్దలైనా చొరవ చూపించి సభకు ఆటంకాలు సృష్టించకుండా.. సభ సజావుగా, శాంతియుతంగా జరిగేటట్లు ఒక ప్రయత్నం చేస్తారని ఆశిస్తున్నాం. పాలకులకు మరోసారి చెబుతున్నాం. జనసైనికులు, వీరమహిళలతో పెట్టుకోకండి. మా పార్టీలో వాళ్లే బలమైన శక్తి. పవన్ కళ్యాణ్ నాయకత్వం కోసం ప్రజలు, యువత ఎదురు చూస్తున్నారు.

**సినీ పెద్దలు ప్రజల తరఫున నిలబడాలి**

పవన్ కళ్యాణ్ పేరు ఎత్తితే ప్రభుత్వం ఎందుకు ఉలిక్కి పడుతోందో అర్ధం కావడం లేదు. సినిమా పరిశ్రమలో విజయం అనేది ప్రజలపై ఆధారపడి ఉంటుంది. సినిమా బాగుంటే ఒకటికి నాలుగు సార్లు చూస్తారు. లేకపోతే ఒక్క సారి చూసి వదిలేస్తారు. ముఖ్యమంత్రి ఆలోచన వైఖరి విచిత్రంగా అనిపిస్తోంది. ప్రజలు పేదవాళ్లు అని చెప్పి వకీల్ సాబ్ సినిమా అప్పుడు టికెట్ రేట్లు తగ్గించిన ఆయన.. ఇప్పుడు ప్రజలంతా ధనవంతులు అయిపోయారో, లేక అప్పు తెచ్చిన రూ.7 లక్షల కోట్లతో వారిని ధనవంతులను చేశారో తెలియదు గానీ సినిమా టికెట్ల రేట్లు పెంచుతున్నామని జీవో ఇచ్చారు. దీనికి ముఖ్యమంత్రిని సినీ పెద్దలు సన్మానించాలని నిర్ణయించడం విని ఆశ్చర్యమేసింది. దేనికోసం ఈ సన్మానం చేస్తున్నారో వివరించాలి. ముఖ్యమంత్రి తీరుతో అన్ని వర్గాలకు అపార నష్టం జరిగింది. సంక్షేమం పేరుతో విపరీతంగా దోపిడీ జరిగింది. సినీ పెద్దలు వైఖరి మార్చుకొని రాష్ట్ర ప్రజల తరపున నిలబడాలి. మీలాంటి వారికే ఇలాంటి పరిస్థితి ఉంటే సామాన్యుడి పరిస్థితి ఏంటి?

**ముఖ్యమంత్రిగా పనిచేసిన రోశయ్య సంతాప తీర్మానం పెట్టరా?**

శాసనసభ వ్యవహారాలు చూస్తే బాధ కలుగుతోంది. సభలో ప్రతిపక్షాలకు ఎలా సమాధానం చెప్పాలో రోశయ్యని చూసి నేర్చుకోవాలి. ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తికి సంతాప తీర్మానం పెట్టకపోవడం విచారకరం. ఈ సమావేశాలు ముగిసే లోపు ఆయనకు నివాళులు అర్పించాలి. అటువంటి నాయకుల గురించి సభలో చర్చించాలి. నేటి తరం ప్రజాప్రతినిధులకు రోశయ్య పని తీరు వివరించాలి. దీనిపై ముఖ్యమంత్రి స్పందించాలని జనసేన తరపున విజ్ఞప్తి చేస్తున్నామని" అన్నారు.

# ఆవిర్భావ సభకి దామోదరం సంజీవయ్య చైతన్య వేదికగా నామకరణం

- జనసేనాని నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న దళితులు
- ఆవిర్భావ దినోత్సవం తరువాత రాష్ట్రంలో గణనీయంగా రాజకీయ పరిస్థితులు మారుతాయి
- చలో అమరావతి పేరుతో రాష్ట్ర రాజధానిగా అమరావతియే ఉంటుంది
- ఆవిర్భావ సభ కి విజయవాడ నుంచి సుమారు లక్ష మంది హాజరవుతారు
- విజయవాడ ప్రెస్ క్లబ్ లో ఆవిర్భావ సభ పోస్టర్ ఆవిష్కరణ
- విజయవాడ నగర అధ్యక్షులు పోతిన మహేష్

**విజయవాడ, (జనస్వరం) :** జనసేన పార్టీ 9వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని విజయవాడ ప్రెస్ క్లబ్ లో పోస్టర్ను విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని విడుదల చేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ సభా ప్రాంగణానికి దామోదరం సంజీవయ్య చైతన్య వేదిక పవన్ కళ్యాణ్ పేరు ఖరారు చేసినందుకు దళితులందరూ పవన్ కళ్యాణ్ నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తూ పవన్ కళ్యాణ్ ని దళిత పక్షపాతని కొనియాడుతున్నారని తెలియజేశారు. చలో అమరావతి పిలుపుతో రాష్ట్ర రాజధాని అమరావతి గానే ఉంటుందని తెలియజేశారు. రాబోయే రోజుల్లో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరుగుతాయని చెప్పడానికి ఇదే నిదర్శనమన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం తర్వాత రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు పూర్తిగా మారిపోతాయన్నారు. రాష్ట్ర దశ దిశ మారుతుందని, పార్టీ ఇప్పటికే క్షేత్రస్థాయి



లో బలంగా ముందుకు వెళుతుందని తెలియజేశారు. అనేక ప్రజా సమస్యలపై పవన్ కళ్యాణ్ నిరంతరం పోరాడుతున్నారని తెలియజేశారు. ఆవిర్భావ సభను అడ్డుకునేందుకు అధికార పార్టీ అనేక కుట్రలు చేస్తుందని అందుకే అనుమతులు మంజూరు చేయడానికి కాలయాపన చేశారని పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ తెలిపారన్నారు. జనసేన యువతతో పెట్టుకోవద్దని హెచ్చరిక జారి చేసిన తదుపరి అనుమతులు లభించాయని, విజయవాడ నగరం నుంచి లక్ష మందికి పైగా మూడు నియోజకవర్గాల నుంచి ఆవిర్భావ సభకు తరలి వస్తారని ఇప్పటికే విజయవాడ నగరంలోని నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆవిర్భావ దినోత్సవ ఏర్పాట్లు నిమగ్నమై ఉన్నారని, సభను విజయవంతం చేయడానికి ప్రత్యేక కార్యాచరణ కూడా రూపొందించుకున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు వెన్న.శివశంకర్, కమల్ల. సోమనాథం, రాష్ట్ర సహాయ కార్యదర్శి పోతిరెడ్డి.అనిత, రాష్ట్ర చేనేత కార్యదర్శి నెమళ్ల.సంజీవ రావు, నగర నాయకులు బొలిశెట్టి. వంశీకృష్ణ, విజయవాడ ప్రధాన కార్యదర్శి నాగేష్, కార్యదర్శి పాల.రజిని, ఆలియా బేగం, సాబిన్కార్. నరేష్, ఇజడ.మురళి, రాఘవరెడ్డి, డివిజన్ నాయకులు పొట్నూరు శ్రీను, రెడ్డి పల్లి గంగాధర్, జనసేన నాయకులు నజీబ్, బావి శెట్టి శ్రీను, పోలిశెట్టి శివ, రామయ్య, తదితరులు పాల్గొన్నారు

# చెక్ పోస్ట్ ఎస్‌పిఓలకు జీతాలు చెల్లించాలి

### జనసేన పార్టీ డిమాండ్



**కదిరి, (జనస్వరం) :** 2020 సంవత్సరంలో ప్రభుత్వం అవుట్ సోర్సింగ్ విధా నంలో చెక్ పోస్టుల్లో స్పెషల్ పోలీస్ ఆఫీసర్ గా దాదాపు నాలుగు వేల మంది వరకు ఈ రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. వారికి 15 వేల రూపాయలు నెల నెల జీతం ఇచ్చేలాగా, వారు చెక్ పోస్టులలో మద్యం, ఇసుక, ఎర్రచందనం, గుట్కా ఇలాంటివి అక్రమ రవాణా జరగకుండా నిరోధించడానికి వారిని ఎం పిక చేశారు. కానీ వారికి ప్రభుత్వం గత 11 నెలల నుంచి జీతాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దానివలన వారు ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే వారికి జీతాలు ఇవ్వాల్సిందిగా జనసేన పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనిపక్షంలో ఈ సమస్యను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తామని కదిరి జనసేన పార్టీ ఇంచార్జ్ భైరవ ప్రసాద్ తెలియజేశారు.

### పెనుకొండ నియోజకవర్గ జనసేన కార్యకర్తలతో

# జిల్లా అధ్యక్షులు ఆత్మీయ సమావేశం





**పెనుకొండ, (జనస్వరం) :** నియోజకవర్గం నాయకులు, జనసైనికులు ఆధ్వర్యంలో గ్లోబల్ ట్రస్ట్ ఫంక్షన్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం గురించి నాయకులకు, జనసైనికులకు ప్రతి ఒక్కరు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం నమోదు చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు. అలాగే మార్చి 14వ తేదీ ఆవిర్భావ సభకు అనంతపురం జిల్లా నుండి నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం నియోజకవర్గ నాయకులు లోకేష్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభోత్సవానికి విచ్చేసిన జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్ చేతుల మీదుగా చలివేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు, మండల అధ్యక్షులు, నాయకులు, జనసైనికులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఆవిర్భావ దినోత్సవ సభను అడ్డుకోవడం సమంజసం కాదు

### దాచేపల్లి మండల జనసేన నాయకులు

**దాచేపల్లి, (జనస్వరం) :** దాచేపల్లి మండల పార్టీ కార్యాలయంలో మంగళవారం జనసేన పార్టీ మండల నాయకులు పత్రికా సమావేశంలో మాట్లాడుతూ వైసిపి నాయకులు పోలీసులను అడ్డుపెట్టుకొని సభకు అడ్డంకులు సృష్టించడం సమంజసం కాదని, ఇప్పటికే ట్రావెల్ ఏజెంట్‌లను పోలీస్ స్టేషన్‌కు పిలిపించుకుని బెదిరించినట్లు మా దృష్టికి వచ్చిందని తెలిపారు. ప్రజాస్వామ్య దేశంలో రాజకీయ పార్టీగా సభలు, సమావేశాలు చేసుకునే నైతిక





హక్కును కాలరాసే విధంగా పోలీసులు వ్యవహరించడం ప్రజల స్వేచ్ఛను హరించడమేనన్నారు. మీరు ఎంత బయపెట్టాలని చూస్తే అంతకు రెట్టింపుగా సభను విజయవంతం చేస్తాం తప్ప మీ తాటాకు చప్పుళ్లకు బయపడే ప్రసక్తే లేదని మండల పార్టీ అధ్యక్షుడు మందపాటి దుర్గారావు పేర్కొన్నారు. సభను జయప్రదం చేసే విధంగా ప్రజలు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అంబటి మల్లి, మండల నాయకులు సొంటెం కొండలు, కోట మధు, కిచ్చంశెట్టి లక్ష్మీనారాయణ, అంబటి స్వామి, ఎస్సీ నాయకులు పాముల కిషోర్, జక్కా సుబ్బయ్య, గురజాల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ కేటాయింపులపై లోతైన చర్చ జరగాలి

**జనసేనపార్టీ పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్**

**అమరావతి, (జనస్వరం) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ వాస్తవాలకు దూరంగా, ప్రజలకు ఏ మాత్రం ఉపయోగపడని విధంగా ఉందని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ విశ్లేషించారు. డాంబికాలు, ప్రచార ఆర్భాటాలకు బడ్జెట్ ను ఉపయోగించుకుంటున్నారని దుయ్యబట్టారు. గత ఏడాది బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు సంక్షేమానికి మా ప్రభుత్వం పెద్దపీట వేసిందని పదే పదే గొప్పలు చెప్పుకున్న నాయకులు.. ఏ వర్గానికి కూడా న్యాయం చేసింది లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపులపై శుక్రవారం సాయంత్రం మంగళగిరి పార్టీ కార్యాలయంలో నాదెండ్ల మనోహర్ మీడియాతో మాట్లాడారు. ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. “తమిళ మహాకవి తిరువల్లువార్ కవిత్వాన్ని ఉటంకిస్తూ ముఖ్యమంత్రిని ఉద్దేశించి ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ బడ్జెట్ ప్రసంగాన్ని ప్రారంభించారు. గొప్ప పాలకులు అనబడేవారు అత్యంత క్లిష్ట సమయాల్లో కూడా ఇతరులకు ఉపకారం చేయకుండా ఉండరు. వారి నైతిక బాధ్యతల గురించి స్పష్టమైన దృక్పథాన్ని కలిగి ఉంటూ ఎన్ని అడ్డంకులు ఎదురైనా ధర్మపథం మరియు న్యాయం మార్గాల నుంచి వైదొలగరు. ఆత్మగౌరవంతో దయతో కూడిన ధైర్యంతో ముందుకు సాగుతారు... అంటూ ప్రసంగించారు. బుగ్గన మాటల్లో ముఖ్యమంత్రిని పొగిడారో.. రాష్ట్ర ప్రజలకు ఏమీ తెలియదులే అని ఆయన క్యారెక్టర్ గురించి చెప్పే ప్రయత్నం చేశారో అర్థం కాలేదు. అయ్యా మంత్రి గారూ... సీఎం అహంకారంతో రాష్ట్ర ప్రజలు నలిగి పోతున్నారు. తమిళ కవి సూక్తుల బదులు వేమన సూక్తి అయిన అల్పుడెపుడు పలుకు ఆడంబరంగాను.. సజ్జనుండు పలుకు చల్లగాను అని చెప్పి ఉంటే ఆయనకు కరెక్టుగా సరిపోయేది.



కేటాయించడం.. సవరించడం తప్ప ఖర్చు పెట్టింది లేదు ప్రభుత్వ తీరుతో క్షేత్ర స్థాయిలో సామాన్యుడు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఆ ఇబ్బందులను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికే జనసేన పార్టీ రోడ్ల దుస్థితిపై డిజిటల్ క్యాంపెయినింగ్ చేసింది. గత ఆర్థిక సంవత్సరం రోడ్ల మరమ్మతులు, కొత్త రోడ్ల నిర్మాణం కోసం బడ్జెట్ లో రూ. 7500 కోట్లు కేటాయించారు. దానిని సవరించి రూ.5 వేల కోట్లకు తగ్గించారు. చివరికి మరమ్మతుల కోసం ఎంత విడుదల చేశారో ఎవరికీ తెలియదు. రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా గోతులు పడ్డ రోడ్లే దర్శనమిచ్చాయి. జనసేన చేపట్టిన డిజిటల్ క్యాంపెయినింగ్ తో ఉలిక్కిపడ్డ ముఖ్యమంత్రి హడావుడిగా ప్రెస్ కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి రూ.2 వేల కోట్లు రోడ్ల మరమ్మతుల కోసం విడుదల చేస్తున్నామని ప్రకటించారు. రోడ్ల మరమ్మతులను నెల రోజుల్లో పూర్తి చేస్తామని గత ఏడాది నవంబర్ లో చెప్పారు. తరువాత తుపాన్లు వచ్చాయని, వర్షాలు పడుతున్నాయని పనులు నెలల తరబడి వాయిదా వేసుకుంటూ వెళ్లారు. గత ఏడాది రూ.2 వేల కోట్లే ఖర్చు చేయని మీరు ఇప్పుడు రూ.8500 కోట్లు ఖర్చు చేస్తామని చెబితే ఎవరు నమ్ముతారు.

**- సాయం పొందే మత్స్యకారుల్లో ఇంత కోతా?**

97 వేల మంది మత్స్యకారులకు రూ. 10 వేల చొప్పున ఇస్తున్నామని ఆర్థిక మంత్రి గొప్పగా చెప్పుకున్నారు. సముద్రం మీదకు వేటకు వెళ్లే మత్స్యకారులు దాదాపు 2 లక్షల 30 వేల మంది ఉంటే కేవలం 97 వేల మందికి రూ. 10 వేలు చొప్పున ఇచ్చి ఈ ప్రభుత్వం చేతులు దులుపుకుంది. మత్స్యకార గ్రామాల్లో పరిస్థితులు, వారి స్థితిగతులు చూస్తే వాళ్లు పడుతున్న కష్టాలు, ఇబ్బందులు మీకు అర్ధమవుతాయి. పశుసంవర్ధక శాఖ, పాడి పరిశ్రమతో కలిపి మత్స్యకార శాఖకు రూ.1568 కోట్లు మాత్రమే కేటాయించారు. గత ఏడాది కేటాయింపులతో పోలిస్తే కేవలం 10 శాతం మాత్రమే పెంచారు. ఈ బడ్జెట్ కేటాయింపులు ఏ కోణం నుంచి చూసినా నిరుపయోగమే.

**- ఏ ప్రాతిపదికన తెలంగాణతో పోల్చుకోగలం**

ప్రతి ఏడాది బడ్జెట్ పెంచుకుంటూ పోతున్నారు. ఉమ్మడి రాష్ట్ర బడ్జెట్ లక్షా 61 వేల కోట్లు. మొన్న తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రూ. 2 లక్షల 56 వేల కోట్లు. ఈ రోజు మన రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ కూడా రూ.2 లక్షల 56 వేల కోట్లు. ఏ ప్రాతిపదికన తెలంగాణ రాష్ట్రంతో మనం పోల్చుకోగలుగుతాం. జనాభా, విస్తీర్ణం పరంగా మన రాష్ట్రం పెద్దది. మనకున్నన్ని సహజ వనరులు ఆ రాష్ట్రానికి లేవు. ఇన్ని అంశాల్లో ఇంత తేడా ఉంటే వాళ్ల బడ్జెట్, మన బడ్జెట్ మాత్రం ఒక్కటే. దీనిపై మనందరం లోతుగా చర్చించాలి.

**- ఇలా అయితే పెట్టుబడులు ఎలా వస్తాయి**

పరిశ్రమల శాఖకు బడ్జెట్ కేటాయించడం... రెండు, మూడు నెలలలో సవరించడం. ఇలా చేసే రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా చేస్తున్నారు. ఇన్ఫ్రాస్ట్రక్చర్ కు గత ఏడాది రూ. 1133 కోట్లు కేటాయించారు. చివరకు సవరించి రూ. 331 కోట్లకు తీసుకొచ్చారు. అదేవిధంగా పరిశ్రమల శాఖకు గత ఆర్థిక సంవత్సరంలో రూ. 2540 కోట్లు కేటాయించారు. మన ప్రాంతానికి అద్భుతంగా పరిశ్రమలు వస్తాయి. యువతకు ఉపాధి దొరుకుతుందని చెప్పారు. చివరకు ఆ బడ్జెట్ కేటాయింపులను సవరించి రూ. 1906 కోట్లకు కుదించారు. బడ్జెట్ ప్రసంగంలో ప్రత్యేకంగా తమిళ కవి గురించి మాట్లాడారంటే ముఖ్యమంత్రికి, ఆయన సహచర మంత్రులకు అక్కడ పెట్టుబడులు ఉన్నాయని అర్థమవుతోంది” అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షులు బి. మహేందర్ రెడ్డి, పీఏసీ సభ్యులు పంతం నానాజీ, ముత్తా శశిధర్, పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ పాల్గొన్నారు.

## ప్రజల అవసరాలను గుర్తించి పరిష్కరించడమే ధ్యేయం

**జనసేన నాయకులు హుసేన్ ఖాన్**



**విజయనగరం (జనస్వరం) :** నియోజకవర్గం మేయర్ వెంపడం లక్ష్మీ కార్పొరేటర్‌గా గెలిచిన 11వ డివిజన్‌లో మూడు నెలలుగా స్వర్ణ రకం మధ్యస్త సన్న బియ్యం పంపిణీ చేసే వెహికల్ ప్రజల ఇంటి వద్దకు రాకుండా రేషన్ డిపోలోనే బియ్యం ఇతర సామాగ్రి అందజేస్తున్నారు. ఈ విషయాన్ని గమనించిన విజయనగరం జిల్లా జనసేన నాయకులు కార్పొరేటర్ అభ్యర్థి హుసేన్ ఖాన్ అధికారులతో మాట్లాడి రేషన్ వాహనాన్ని ప్రజల వద్దకే వచ్చేలా చేశారు. గెలిచిన నాయకులు తమ కోసం పని చేయకపోయినా ఓడిపోయిన జనసేన పార్టీ నాయకులు మాత్రం ప్రజల కోసం పోరాటం చేయడం చూసి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

**మానవత్వం చాటుకున్న**

## జగ్గయ్యపేట జనసేన నాయకులు



**జగ్గయ్యపేట, (జనస్వరం) :** జనసైనికుడు పాషా అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న జనసేన నాయకులు బడే మనోజ్, బడే భరత్ వెంటనే స్పందించి రూ.5000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. అదే క్రమంలో జనసేన మలిదశ క్రియాశీలక సభ్యత్వాలు ప్రారంభమైన నేపథ్యంలో జనసైనికులు కొంతమందికి ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నందున రూ.10,000 వేలు కేటాయించారు. ఈ సందర్భంగా స్థానిక జనసైనికులు తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదే తరుణంలో ఈ నెల 6న ప్రారంభించిన జనసేన జెండా దిమ్మెకు రూ.5000 ఆర్థిక సాయంగా అందజేశారు.

## జనసేనపార్టీ ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయండి

**గుంటూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకటరత్తయ్య**

**గుంటూరు, (జనస్వరం) :** మార్చి 14వ తేదిన మంగళగిరి నియోజకవర్గంలోని ఇప్పటం గ్రామంలో జరగబోయే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయాలని జనసేన పార్టీ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకటరత్తయ్య అన్నారు. పెదనందిపాడు మండలంలో జనసేన నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నేడు సామాన్యుడి సగటు జీవితం ఆందోళనగా వున్నది. ఇంటి పన్ను, తడిచెత్త, పోడిచెత్త, విద్యుత్, పెట్రోల్, డీజిల్ నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయన్నారు. జిల్లా కార్యదర్శి దేగల లక్ష్మణ్ మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో ఎలాంటి సమస్యలపైన అయిన స్పందించే ఏకైక పార్టీ జనసేన పార్టీ



మాత్రమే అన్నారు. ఆవిర్భావ సభకు జనసైనికులు, వీర మహిళలు, కార్యకర్తలు అధికసంఖ్యలో తరలి రావాలని దేగల లక్ష్మణ్ అన్నారు. జిల్లా సంయుక్త కార్యదర్శి చట్టాల త్రినాధ్ మాట్లాడుతూ పార్టీ క్రియాశీలక సభ్యాత్వాలు ఎక్కువ సంఖ్యలో మన ప్రత్తిపాడు నియోజకవర్గం నుంచి చేయటం సంతోషంగా ఉందన్నారు. అదే స్ఫూర్తితో రేపు జరగబోయే ఆవిర్భావ దినోత్సవ సభను జయప్రదం చేయాలని అందుకు మనం ప్రత్తిపాడు నియోజకవర్గంలోని అయిదు మండలాల నుంచి భారీగా కార్యకర్తలు, జనసైనికులు తరలి రావాలని త్రీనాథ్ అన్నారు. పెదనందిపాడు మండలం జనసేన పార్టీ అధ్యక్షులు కోల్లా లీలా గోపినాథ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో జనసేన పార్టిని బలోపేతం చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. నూతనంగా పార్టీ కార్యక్రమాల కమిటి సభ్యునిగా నియమితులైన యడ్ల వెంకటేశ్వరరావును జనసేన నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యులు యడ్ల వెంకటేశ్వరరావు, గుంటూరు రూరల్ మండల కార్యదర్శులు ముళ్ళపూడి చిన్న వెంకటేశ్వరరావు, తోటవెంకటేష్, పెదనందిపాడు మండల ప్రధాన కార్యదర్శి నూనె శ్రీనివాసరావు, జనసేన పార్టీ వరగాని, గ్రామ అధ్యక్షులు ఒబ్బినేని శ్రీను, నూనె పవన్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## జనసేనపార్టీ ఆవిర్భావ సభను జయప్రదం చేయండి

**మైలవరం ఇంఛార్జ్ అక్కల రామ్మోహన్ రావు**

**మైలవరం, (జనస్వరం) :** మార్చి 14 ఇప్పటం గ్రామంలో దామోదరం సంజివయ్య సభా వేదికగా పవన్ కళ్యాణ్, నాదెండ్ల మనోహర్ పిలుపు మేరకు మైలవరం నియోజకవర్గం నుండి భారీగా జనసైనికులు, వీరమహిళలు తరలి రావాలని, కనివిని ఎరుగని విధంగా సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చింతల లక్ష్మి, వివిధ మండలం అధ్యక్షులు కోలా రాజు, పోలి శేటి తేజ, వై.నరసింహ రావు, శీలం. బ్రహ్మం, కాంతారావు, కొండపల్లి మునిసిపల్ పోటీ చేసిన అభ్యర్థులు అడపా శివ, వై.నాని, వై.ప్రవీణ్, రామాంజినీయులు, సుజాత, చరణ్, సురేష్, వెంకీ, కోటయశ్వరావు, నాగరాజు, కుమార్, గోలపూడి గ్రామ పార్టీ అధ్యక్షులు ధర్మారావు, అది నారాయణ,




కొమ్మురీ వెంకటస్వామి, హనుమంతు రావు తదితరులు పాల్గొన్నారు.

# “చలో అమరావతి” పోస్టర్ విడుదల

**నెల్లూరు, (జనస్వరం) :** మార్చి 14న జనసేన పార్టీ 8వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఇప్పటం గ్రామం వద్ద జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారి నేతృత్వంలో జరగనున్న భారీ బహిరంగ సభ వివరాలు తెలిపే “ఛలో అమరావతి” పోస్టర్ ను నేడు నెల్లూరు సిటీ నియోజకవర్గ జనసేన కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి విడుదల చేసారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ జనసేన పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ బహిరంగసభలో ప్రతి ఒక్క కార్యకర్త పాల్గొనాలని కోరారు. సభా ప్రాంగణానికి శ్రీ దామోదరం సంజీవయ్య చైతన్య వేదికగా నామకరణం చేశారన్నారు. నియోజకవర్గాల వారీగా బహిరంగ సభకు చేరుకునేందుకు పార్టీ తరఫున ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసి ఉన్నామన్నారు. మూడేళ్ళ ఈ ప్రభుత్వ కాలంలో ప్రజలు అన్ని రకాలుగా మోసపోయారన్నారు. రాష్ట్ర ప్రజలు పవన్ కళ్యాణ్ అనే శక్తి వైపు ఆశతో చూస్తున్నారని 14వ తేదీన జరిగే బహిరంగ సభతో రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు సంభవిస్తాయని అన్నారు. ఇప్పటికే అనుభవం పేరుతో చంద్రబాబుకి, అవకాశం పేరుతో జగన్ రెడ్డికి అధికారం ఇచ్చి రాష్ట్ర ప్రజలు నష్టపోయారని ఇప్పుడు 2024 లోపు ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాబోయే ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అని, ఇందులో ఎలాంటి సందేహాలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గ ఇంచార్జీ నలిశెట్టి శ్రీధర్, సూళ్లూరు పేట నియోజకవర్గ ఇంచార్జ ఉయ్యాల ప్రవీణ్, కోవూరు నియోజకవర్గ నాయకులు దాడి అజయ్, వీరమహిళలు షేక్ ఆలియా, శిరీష రెడ్డి, నాయకు లు శ్రీకాంత్, షేక్ అక్తర్, కుక్క ప్రభాకర్, అనిల్ నాయకులు పాల్గొన్నారు.




## సీఎం జగన్‌కి మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపే హక్కు లేదు



**విజయవాడ, (జనస్వరం) :** సీఎం జగన్ రెడ్డికి మహిళా దినోత్సవాన్ని నిర్వ హించే అర్హత లేదని జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు పోతిన మహే ష్ అన్నారు. మహిళలకు ఈ ప్రభుత్వంపై నమ్మకం పోయిందని, మహిళల అభివృద్ధి సంక్షేమాన్ని వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందనడానికి నిదర్శ నం పెళ్లి కానుక పథకం, సబ్సిడీ రుణాలు మంజూరు, విదేశీ విద్యా పథకం రద్దు చేయడమేనన్నారు. జన్మనిచ్చిన తల్లికి, తోడబుట్టిన చెల్లికి అన్యాయం చేసి న సీఎం జగన్ ఈ రాష్ట్రంలో మహిళలకు రక్షణ కల్పిస్తారంటే నమ్మే స్థితిలో మహిళలు లేరని తెలిపారు. అందుకే మహిళలపై దాడులు చేస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం లేదన్నారు. మహిళా సాధికారతకు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.

## అగ్ని ప్రమాద బాధితురాలికి జనసేన ఆర్థిక సహాయం



**ఖమ్మం, (జనస్వరం) :** రెక్కాడితే కానీ డొక్కాడని ఒక నిరుపేద మహిళ భర్త చనిపోవడంతో కూలి పనులు చేసుకుంటూ ఒంటరిగా జీవిస్తుంది. సరైన ఇల్లు కూడా లేకపోవడంతో చిన్న పాకను వేసుకొని నివాసముంటుంది. ఈ క్రమంలోనే రోజు మాదిరిగా కూలి పనులకు వెళ్ళింది. ప్రమాదవశాత్తు మధ్యాహ్న సమయంలో ఇంటికి నిప్పు అంటుకొని స్థానికులు వచ్చేసరికి పూరి గుడిసె పూర్తిగా దగ్ధమై పోయింది. కూలి నాలి చేసుకుంటూ రూపాయి కూడా పెట్టుకున్న డబ్బులు, వంట సామాగ్రి, బట్టలు పూర్తిగా దగ్ధమై కట్టుబట్టలతో మిగిలింది. గ్రామస్తులు ఆపదలో ఆదుకునే ఉమ్మడి ఖమ్మం జిల్లా జనసేన యువజన అధ్యక్షులు డేగల రామచంద్ర రావుకు తెలియజేశారు. స్పందించిన రామచంద్ర రావు జనసేన సభ్యులను వెంట తీసుకొని అశ్వారావుపేట మండలం పిచుకుల పాడు అగ్ని ప్రమాద బాధితులు ఇంటికి వెళ్లి ప్రమాదం జరిగిన వివరాలు తెలుసుకొని బాధితురాలి ధైర్యం చెప్పి ఐదు వేల రూపాయల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు నాగబాబు, భాస్కర్, అయ్యప్ప, కుమారస్వామి స్థానిక టీఆర్ఎస్ నాయకులు నిర్మల పుల్లారావు, పసుపులేటి రామారావు పాల్గొన్నారు.

## వీఆర్ఏల దీక్షకు జనసేన మద్దతు




ఆదిలాబాద్, (జనస్వరం) : గ్రామ రెవెన్యూ సహాయకులు చేపట్టిన రిలే నిరాహారదీక్షలకు జనసేన పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు సుంకెట మహేష్ బాబు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ సహాయకుల రాష్ట్ర ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపు మేరకు 11వ తేదీ నుంచి 15వ తేదీ వరకు మండల ఆఫీసుల ముందర రిలే నిరాహారదీక్షలు చేస్తున్నారు. గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీలో ఇచ్చిన హామీ ప్రకారం పేస్కెల్ అమలు చేయాలని, 55 సంవత్సరాల వయస్సు పైబడిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని, వీఆర్ఏ లందరికీ వారి స్వంత గ్రామంలో డబుల్ బెడ్రూమ్ ఇళ్లు నిర్మించాలని, అర్హత కలిగిన వీఆర్ఏలకు ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే తదితర సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో భవిష్యత్ కార్యాచరణ ప్రకారం పోరాటంలో జనసేన పార్టీ గ్రామ రెవెన్యూ సహాయకులకు పూర్తి స్థాయి మద్దతు తెలియచేస్తుందని పేర్కొన్నారు.

## జనసేనపార్టీకి విరాళం



**మంగళగిరి, (జనస్వరం) :** మంగళగిరి జనసేనపార్టీ కార్యాలయంలో పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌కి కృష్ణా జిల్లా ఉపాధ్యక్షులు బొలియశెట్టి శ్రీకాంత్, విజయదుర్గ దంపతులు కుమార్తె ఆక్షయ కుమారుడు లోకేష్ జనసేన పార్టీకి రూ.లక్ష విరాళం అందజేశారు. ఈ సందర్భంగా పీఏసీ ఛైర్మన్ మనోహర్ మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గం కొండపల్లి మున్సిపాలిటీలో నివసించే బొలియశెట్టి శ్రీకాంత్ దంపతులు పార్టీకి విరాళం ఇవ్వడం చాలా ఆనందంగా వుంది. పార్టీకోసం 2014లో పార్టీ పెట్టినప్పుడు నుండి పార్టీ కోసం కష్టపడు తున్నారన్నారు. అలాగే జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులు బొలియశెట్టి శ్రీకాంత్ నాలుగు నియోజకవర్గంలో ఉన్నా మండల కమిటీ బాధ్యతలు కూడా సక్రమంగా ముందుకు తీసుకొని వెళ్లడం చాలా ఆనందంగా అన్పించిందని, జనసేన పార్టీని ఇంతగా ప్రేమించే వాళ్ళు ఉండ టం జనసేనపార్టీ అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చింతల లక్ష్మీ కుమారి, అన్నపూర్ణమ్మ పాల్గొన్నారు.

## నూజివీడు నుండి డీఎస్పీ ఆఫీస్ తరలింపును అడ్డుకుంటాం

- ఒక్క ప్రభుత్వ కార్యాలయం నూజివీడు నుండి వెళ్ళిన ఊరుకోనే ప్రసక్తే లేదు
- జనసేన ఆధ్వర్యంలో నూజివీడు టౌన్ లో పాదయాత్ర ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నా, వినతిపత్రం అందజేత
- నూజివీడు జనసేన నాయకులు




నూజివీడు, (జనస్వరం) : కృష్ణా జిల్లా నూజివీడు జనసేన పార్టీ ఆధ్వర్యంలో డీఎస్పీ కార్యాలయం జంగారెడ్డిగూడెం, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ వారి కార్యాలయం, జిల్లా కోర్ట్ ఏలూరుకు తరలింపునీ నిరసిస్తూ నూజివీడు, విజయవాడ జిల్లాలోనే ఉంచాలని కోరుతూ స్థానిక బస్టాండ్ నుండి చిన్న గాంధీ బొమ్మ సెంటర్ కలుపుకొని నిరసన తెలుపుతూ పాదయాత్రగా ఆర్డీఓ ఆఫీసు వద్ద ధర్నా నిర్వహించి, వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నూజివీడు, ఆగిరిపల్లి, ముసునూరు మండలం అధ్యక్షులు ఎర్రంశెట్టి.రాము, జలసూత్రం.పవన్, అబ్బూరి.రవి కిరణ్, జనసేన నాయకులు తోట వెంకట్రావు, పాశం నాగబాబు, మరీదు శివరామకృష్ణ, బండారు రాజు, ముమ్మలనేని సునీల్ కుమార్, రామిసెట్టి.తేజస్విని, ముక్కు మహేష్, యదలా వెంకట్, పొన్నూరు రాము, ఎస్కే. సలీమ్, సాయి కిరణ్, చక్రి, మహేష్, శివ, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆచంట నియోజకవర్గంలో ఐదు రోజులు పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఆచంట, (జనస్వరం) :** రెండో రోజు – వల్లూరులో జనసేన పార్టీ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ నేలపూడి బేబీ రాజమోహన్ చేతులు మీదుగా మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి నేలపూడి బేబీ రాజమోహన్ మాట్లాడుతూ జనసేన పుట్టినరోజును పురస్కరించుకొని మా గ్రామంలో మొక్కలు పంపిణి చేయడం సంతోషకరమైన విషయమన్నారు. జనసేనపార్టీ జిల్లా సెక్రెటరీ చిట్టూరి శ్రీనివాస్ మాట్లాడుతూ జనసేనపార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆచంట నియోజకవర్గంలో ఐదు రోజులు వేడుకలు నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా రెండో రోజు మొక్కలు పంపిణీ చేసామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిధిగా విచ్చేసిన జిల్లా సంయుక్త కార్యదర్శి రావి హరీష్ మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్థాపించిన జనసేనపార్టీ పుట్టినరోజును పురస్కరించుకొని మొక్కలు పంపిణీ చేయడం సంతోషన్నిచిందన్నారు. ఈ మొక్కలు ఎదిగినట్టే జనసేనపార్టీ కూడా చిన్న మొక్కలా ప్రారంభమై ఈ రోజు రాష్ట్రంలో మహావృక్షంలా పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయుకులు యేడిద తేజా విఘ్నేశ, పంపన శ్రీను, కడిమి ఉమామహేశ్వరావు, యేడిద బాలు, కొప్పుల బాబులు పాల్గొన్నారు.

## నిర్దిష్ట కాలపరిమితిలో ఉద్యోగాల భర్తీ చేయాలి

### మధిర నియోజకవర్గ జనసేన విద్యార్థి విభాగం డిమాండ్



**మధిర, (జనస్వరం) :** రాష్ట్ర ప్రభుత్వం భారీ సంఖ్యలో ఉద్యోగాలు భర్తీ చేయ డానికి ప్రయత్నాలు చేయడం హర్షణీయమని అదే సమయంలో న్యాయ పరమైన ఆటంకాలు లేకుండా ప్రభుత్వం ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేసి నిర్దిష్ట కాలపరిమితిలో ఉద్యోగాల భర్తీ చేయాలని మధిర నియోజక వర్గ విద్యార్థి విభాగం నాయకులు వేముల. వినయ్ కుమార్ అన్నారు. గతంలో ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్ విడుదల చేసి న్యాయస్థానం జోక్యంతో సంవత్స రాల కాలం ఉద్యోగాలు భర్తీ కాలేదని అనేక మంది ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితి ఉందని రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో ఉద్యోగ భర్తీ ప్రకీయ పూర్తి చేసి సీఎం కేసీఆర్ మాట నిలబెట్టుకోవాలని కోరారు.

## ఆవిర్భావ దినోత్సవానికి భారీగా తరలిరండి

**ఎమ్మిగనూరు, (జనస్వరం) :** ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ రేఖ గౌడ్ ఆదేశాల మేరకు స్థానిక పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రాష్ట్ర చేనేత వికాస్ రాష్ట్ర కార్యదర్శి కాస రవి ప్రకాష్, వెంకటేష్లు మాట్లాడుతూ ఈనెల 14 న గుంటూరు జిల్లా. తాడేపల్లి మండలం, ఇప్పటంలో జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవంకు ఎమ్మిగనూరు నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొని సభను విజయవంతం చేసి రాబోయే ఎన్నికలకు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో షబ్బీర్, వినయ్, రాజు, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

# రిపోర్టర్‌కు రాజంపేట జనసైనికులు ఆర్థిక సాయం



**రాజంపేట, (జనస్వరం) :** భారత్ టుడే న్యూస్ ఛానల్‌లో రిపోర్టర్‌గా పనిచేస్తున్న రమణయ్య రాపూరు చెక్ పోస్ట్ దగ్గర కొందరు ఆకతాయిలు తాగి బైక్ డ్రైవ్ చేసి రమణ గారిని ఆక్సిడెంట్ చేయడం జరిగింది. దాని వల్ల అతని కాలు విరిగి కోమాలోకి వెళ్లడం జరిగి, 5 లక్షల పైగా ఖర్చుపెట్టినా ఇంకా పూర్తిగా కోలుకోలేదు. జనసేన పార్టీ రాజంపేట తరపున 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫోర్త్ ఎస్టేట్ గా సమాజం కోసం పనిచేసే మీడియా ప్రతినిధులకు ప్రభుత్వం ఇన్సూరెన్స్ ఇవ్వాలని అలాగే కార్డు వెయ్యి రూపాయలు పైన వైద్య ఖర్చులు అయితే ఆరోగ్యశ్రీ ద్వారా ఇస్తామని చెప్పిన ప్రభుత్వం నేడు అనేక రకాల నియమ నిబంధనలు చెప్పి అలాగే కొన్ని హాస్పిటల్స్ లో మాత్రమే వాటికి వర్తిస్తుంది అని చెప్పడం సరైన విధానం కాదని అన్నారు. యాక్సిడెంట్ అయిన వ్యక్తి అత్యవసర పరిస్థితుల్లో దగ్గరలో ఉన్న మంచి హాస్పిటల్ కి చికిత్స వెళితే అది ఆరోగ్యశ్రీలో కవర్ అవ్వదు అని చెప్పడంతో లక్షల లక్షల రూపాయల ఆర్థిక భారం సామాన్య ప్రజల మీద పడుతుంది. కనీస అత్యవసర పరిస్థితుల్లో ఆరోగ్యశ్రీ అన్ని హాస్పిటల్లో వర్తించే విధానాన్ని తీసుకురావాలని ఎలాంటి చికిత్స అయినా ప్రభుత్వం భరించే విధంగా తయారు చేయాలని అంతేకాకుండా రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఏడేళ్ల క్రితం మొదలైన ట్రామా కేర్ సెంటర్ ఇంకా ప్రజలకు అందుబాటులో లేకపోవడం దురదృష్టకరమని దానిని యుద్ధ ప్రాతిపదికన ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని జనసేన పార్టీ నాయకులు జిల్లా కలెక్టర్ ను, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ జనసేన పార్టీ తరపున ఆర్థిక సహాయం అందజేసిన ఎన్నారై జనసైనికులు ప్రవీణ్ ముప్పల, ప్రశాంత్ భారతాల, సాయి శ్రీనివాస్ ఇడిమడకల, బాలసాయికృష్ణ, అన్నమయ్య జిల్లా సాధన సమితి సభ్యులు శివప్రసాద్ నాగినేని గారికి జనసేన పార్టీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజంపేట జనసేన నాయకులు బాల సాయి కృష్ణ, ప్రశాంత్ భారతాల, గోపి కృష్ణ చెంగలగారి, తాళ్లపాక శంకరయ్య మరియు యు పుల్లంపేట జనసైనికులు మహేష్ అవసాని తదితరులు పాల్గొన్నారు.

## ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ విడుదల



**కళ్యాణదుర్గం, (జనస్వరం) :** అనంతపురం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు టిసీ వరుణ్ ఆధ్వర్యంలో మార్చి 14 జనసేన పార్టీ ఆవిర్భావం సందర్భంగా నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని ప్రతి ఒక్క జనసైనికుడు ఈ సమావేశానికి హాజరుకావా లని కోరుతూ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి లక్ష్మీ నరసయ్య, సంయుక్త కార్యదర్శి బాల్యం రాజేష్, కళ్యాణదుర్గం మండల కన్వీనర్ షేక్ మొహిద్దీన్, సెట్టూరు మండలం కన్వీనర్ లేపాక్షి ఈరన్న, బ్రహ్మ సముద్రం మండలం కన్వీనర్ ఆంజనేయులు, కుందుర్పి మండల కన్వీనర్ జై కృష్ణ జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### నాదెండ్ల మనోహర్ సమక్షంలో
## జనసేనపార్టీలోకి చేరికలు

**మంగళగిరి, (జనస్వరం) :** మంగళగిరి నియోజకవర్గం నుంచి తాడేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ కోలా రంగారావు జనసేన పార్టీలో చేరారు. జనసేన చేనేత వికాస విభాగం ఛైర్మన్, మంగళగిరి ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వీరు జనసేన కండువాలు కప్పుకున్నారు. వీరిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన మనోహర్ కలసికట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ఐటీ విభాగం కో-ఆర్డినేటర్ చవ్వాకుల లీలా కోటేష్ బాబు, తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వర రావు, మంగళగిరి మండల అధ్యక్షులు వాసా శ్రీనివాసరావు, దుగ్గిరాల మండల అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు మరియు జనసేన నాయకులు విష్ణు మెలకల శివ ప్రసాద్ పాల్గొన్నారు.

## ఆవిర్భావ సభను విజయవంతం చేయండి



**విజయవాడ, (జనస్వరం) :** జనసేన పార్టీ తొమ్మిదవ ఆవిర్భావ సభను పురస్కరించుకొని పశ్చిమ నియోజకవర్గ కార్యాలయం వద్ద గురువు మదన్ కుమార్, వల్లంశెట్టి.రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆటో స్టిక్కర్ల కార్యక్రమానికి నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ హాజరైనారు. పశ్చిమ నియోజకవర్గ కార్యాలయం వద్ద జనసేన పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన భారీ బెలూన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ ఆవిర్భావ సభను విజయవాడ నగరంలోని జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళలు విజయవంతం చేసేందుకు ఇప్పటికే అన్ని రకాలు గా సన్నద్ధమ ఉన్నారని, మార్పు కోసం ఏర్పాటు చేసిన జనసేన పార్టీని ప్రజల ఆశీర్వదించాలని, ఆవిర్భావ సభ తర్వాత రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు పూర్తిగా మారిపోతాయని, పవన్ కళ్యాణ్ గారి ప్రసంగం రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్టాలిన్, పోతిన. సాంబశివ రావు షేక్.గయసుద్దీన్, శనివారపు. శివ, రాజా నాయుడు, మోబినా, రామ నాయుడు, బావిశెట్టి.శ్రీను పాల్గొన్నారు.

## ఆల్ కర్నాటక పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానుల సేవా సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం



**చింతామణి, (జనస్వరం) :** ఆల్ కర్నాటక పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానుల సేవా సంఘం ఆధ్వర్యంలో చింతామణి మహేష్‌తో సమావేశమై భవిష్యత్తు కార్యక్రమాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తితో మా సేవా సంఘం ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షులు మురళీగౌడ్, రాష్ట్ర గౌరవనీయులు మంజన్నన్, రాష్ట్ర కోశాధికారి నవీన్, చింతామణి సునీల్, చిక్కబల్లాపూర్ జిల్లా అధ్యక్షుడు జిల్లా శిడ్లఘట్ట హరీష్, కోలారు జిల్లా అధికారులు హిందూ ఆనంద, గోవర్ధన్, హరీష్ చింతామణి తాలూకా అధికారులు గజేంద్ర, రాజేష్, బాలాజీ, శిడ్లఘట్ట తాలూకా అధికారులు విష్ణు, సునీల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### విశాఖపట్నం 64వ వార్డులో
## ఓపెన్ జిమ్‌కు శంకుస్థాపన



**విశాఖపట్నం, (జనస్వరం) :** గ్రేటర్ విశాఖపట్నం మునిసిపాలిటీ 64వ వార్డు పరిధి యాతపాలెం గ్రామంలో 64వ వార్డు జనసేనపార్టీ కార్పొరేటర్ దల్లి గోవిందరెడ్డి అధ్వర్యంలో ఓపెన్ జిమ్ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గోవిందరెడ్డి మాట్లాడుతూ కార్పొరేటర్‌గా గెలిచి సంవత్సరం పూర్తి అవుతున్న సందర్భంగా వార్డు అభివృద్ధి కానుకగా ఇచ్చిన 5 లక్షల రూపాయల నిధులతో యాతపాలెం గ్రామంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయటం జరుగుతుందని, గ్రామ ప్రజలు అందరూ జిమ్‌ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శ్రీధర్, వైసీపీ నాయకులు దేవన్ రెడ్డి, గ్రామ ప్రెసిడెంట్ సమ్మంగి అప్పల నాయుడు, గోడ్డు కన్నరావు, గ్రామ కమిటీ సభ్యులు, పెద్దలు, మహిళలు, జీవీఎంసీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఆవిర్భావ సభకు రండి



**బనగానపల్లె, (జనస్వరం) :** మార్చి 14 సోమవారం గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఇప్పటం దగ్గర జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని బనగానపల్లె జనసేన పార్టీ నాయకులు భాస్కర్ అన్నారు. ఈ సభకు జనసేన పార్టీ కార్యకర్తలు ప్రజలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు మద్యపాన నిషేధం, రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, సిపిఎస్ రద్దు, అధికారంలోకి వచ్చిన వెంటనే మూడు వేల రూపాయల పింఛన్ అని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత దశలవారీగా పెంచుతాము అని చెప్పి మూడు సంవత్సరాల్లో కేవలం 500 రూపాయలు ఇవ్వడం, ఆకాశాన్నంటుతున్న నిత్యావసర ధరలు మరియు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజా సమస్యలపై జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆవిర్భావ దినోత్సవం రోజున ప్రభుత్వాన్ని ప్రశ్నించపోతున్నారని రాష్ట్ర ప్రజలు మార్పు దిశగా అడుగులు వేస్తున్నారని ఈ సభతో సరికొత్త రాజకీయ మార్పు జరగబోతోందని ఈ బహిరంగ సభకు జనసేన పార్టీ కార్యకర్తలు ప్రజలు అత్యధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. గుర్రప్ప, ఓబులేసు, పృథ్వీ, విక్రమ్, అజిత్ రెడ్డి, కాసిం, శివరామిరెడ్డి, జనార్ధన్, రాము పాల్గొన్నారు.

## అనాథ పిల్లల నడుమ జనసేన నాయకురాలు పాలవలస యశస్వి పుట్టినరోజు వేడుకలు



**విజయనగరం, (జనస్వరం) :** విజయనగరం జనసేన నాయకురాలు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం రాత్రి కంటోన్మెంట్‌లో బ్రైట్ ఫ్యూచర్ డెవలప్మెంట్ ట్రస్ట్ అనాథాశ్రమంలో జరుపుకున్నారు. ముందుగా పిల్లల మధ్య భారీకేక్ ను కట్ చేసి వేడుకలను ప్రారంభించి, విద్యార్థులకు స్వీట్లు,బిస్కెట్ ప్యాకెట్లను అందించారు. అనంతరం విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నా పుట్టినరోజును అనాథ పిల్లల మధ్య జరుపుకోవడం కొత్త ఆనందాన్ని, సంతృప్తిని ఇచ్చిందని, పుట్టినరోజును పురస్కరించుకొని మా జనసైనికులు, వీరమహిళలు వివిధ సేవా కార్యక్రమాలు చేయడం చాలా అభినందనీయమని అన్నారు. ఈ సందర్భముగా జిల్లా నలుమూలలనుండి, మరియు పట్టణంనుండి భారీ ఎత్తులో అభిమానులు విచ్చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన ఝాన్సీ వీరమహిళ మాతా గాయిత్రి, మత్స్యకార వికాస విభాగ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గనగళ్ల రాజు, భారీసంఖ్యలో జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

